పెన్ పవర్
తెలంగాణ రౌండప్



గాగిల్లాపూర్‌లో 22-ఎ నిషేధిత జాబితా, భూదాన్ భూమిలో అక్రమ షెడ్లు..

## 22-ఎ నిషేధిత భూముల్లో..!

# అక్రమ బహుళ అంతస్తులు...!


### మున్సిపల్ అనుమతుల్లేవు..! రెవెన్యూ నియంత్రణ లేదు..! బాధ్యత ఎవరిది..?

- దుండిగల్ మండలంలో 22-ఎ యాక్ట్ నిషేధిత భూములకు భద్రత కరువు..
- దొమ్మర పోచంపల్లి సర్వే నెం.168 'పిఓటి' యాక్ట్ 1977 ప్రకారం 22-ఎ జాబితాలో..
- డి.పోచంపల్లి సర్వేనెం.120 ప్రభుత్వ భూమి కూడా 22-ఎ నిషేధిత జాబితాలోనే..
- గండిమైసమ్మ చౌరస్తా సమీపంలో అత్యంత ఖరీదైన ఈ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు..
- కబ్జాలపై రెవెన్యూ నిర్లక్ష్యం..! నిర్మాణాలపై మున్సిపల్ అలసత్వం..
- సర్వే నెం.168లో 'జీరో' పర్మిషన్‌లతో ప్రమాదకర అక్రమ బహుళ అంతస్తులు..
- టిజి-బిపాస్ చట్టాలు దేనికి..? '22-ఎ నిషేధిత' జాబితా ఎందుకు..?

దుండిగల్ సర్కిల్-59- దుండిగల్ మండలంలో ఈ రెండు శాఖల నిర్లక్ష్యంతో.. ఖరీదైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి.. ఎలాంటి అనుమతుల్లేని అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలతో భవిష్యత్తు ప్రమాదాలకు పునాదులు వేస్తున్నారు.. ఇటు '22-ఎ నిషేధిత' జాబితా భూములపై పర్యవేక్షణ లేమితో, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తుంటే..! దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు అనుమతుల్లేని బహుళ అంతస్తులులను, జీరో సెట్‌బ్యాకులతో ప్రమాదకర అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించడం ఆందోళన కలిగిస్తుంది.. ఇప్పటికే దుండిగల్ సర్కిల్ వ్యాప్తంగా వందలాది అక్రమ కట్టడాలు వాటిని తలదన్నేలా అక్రమ భారీ షెడ్ల వ్యవహారం పాఠకులకు తెలిసిందే.. ఈ వ్యవహారాల్లో రెండు శాఖల అధికారులపై, కొందరు అధికారపార్టీ నాయకుల 'ఒత్తిడి' కూడా ప్రజలను ప్రమాదంలో పెడుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ప్రభుత్వంలో ఆర్థిక సంక్షోభం తలెత్తుతేనే ప్రభుత్వ భూముల విలువ తెలుస్తుంది.. !అగ్నిప్రమాదాలు-భూకంపాలు సంభవిస్తే కానీ..! నిబంధనలు పాటించని ఈ అక్రమ కట్టడాలు ఎంత ప్రమాదమో తెలుస్తుంది..! అడవిలో రక్తానికి రుచిమరిగిన క్రూరమృగాలు- లంచాలకు అలవాటు పడిన కొందరు అధికారులు ఒకే కోవకు చెందిన వారిగా పోల్చడంలో అతిశయోక్తి కాదు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 7:

-4లో



సర్వే నెం.168 డి.పోచంపల్లిలో అనుమతుల్లేని అక్రమ నిర్మాణం..



డి.పోచంపల్లి సర్వే నెం.168 నిషేధిత భూమిలో జీరో పర్మిషన్, జీ+5 అక్రమ నిర్మాణం..

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## 90 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తాం

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రవ్యాప్తంగా యాసంగి సీజన్‌లో 148 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి రావొచ్చని వ్యవసాయశాఖ అంచనా వేస్తోందని, అందులో 90 లక్షల టన్నులు సేకరించేందుకు 8,251 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లోని మార్కెట్ యార్డులో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. '16 కోట్లకు పైగా గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాం. సన్నరకాలకు మద్దతు ధరతోపాటు రూ.500 బోనస్ ఇస్తాం. రాష్ట్ర సరిహద్దుల్లో ధాన్యం ఎగుమతులు, దిగుమతులపై పూర్తి నిఘా పెట్టాం. గత సీజన్‌లో 72 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. రైతులు విక్రయించిన 48 గంటల్లో చెల్లింపులు కూడా చేశాం. కొనుగోలు, రవాణా విషయంలో ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటాం. అన్ని జిల్లాల్లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వేగవంతం చేయాలి. నాణ్యత ప్రమాణాల విషయంలో కొన్ని ఇబ్బందులను కొందరు మిల్లర్లు తన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను మిల్లర్లు, కేంద్ర ఆహార మంత్రిత్వశాఖతో సమన్వయం చేసుకుని పరిష్కరిస్తాం' అని మంత్రి చెప్పారు. కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ రాధికా దేశ్‌ముఖ్ పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్‌లో గ్రంథాలయాల కోసం వినతిపత్రం..

### యువత భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని బీఆర్‌ఎస్ నేతలు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి..

- బీఆర్‌ఎస్ యువనాయకుడు కోలా శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో..
- కుత్బుల్లాపూర్--దుండిగల్ మండలాల్లో పబ్లిక్ లైబ్రరీల కొరతపై ప్రస్తావన..
- బిఆర్‌ఎస్ నేతల బృందం ఎమ్మెల్యే కె.పి వివేకానందకు వినతిపత్రం సమర్పణ..
- చదువు కోసం నగరానికి వెళ్లాల్సిన పరిస్థితి, ప్రైవేట్ స్టడీ హాల్స్‌పై ఆధారం..
- "గ్రంథాలయాలు మానసిక స్థైర్యానికి కేంద్రాలు" స్పందించిన ఎమ్మెల్యే..



-మిగతా 5లో

# 22-ఎ నిషేధిత భూముల్లో..! అక్రమ బహుళ అంతస్తులు..!






సర్వే నెం.168 22-ఎ నిషేధిత జాబితాలో ఉన్న భూమిలో జీ+5 అక్రమ బహుళ అంతస్తులు..

గాగిల్లాపూర్ 22-ఎ నిషేధిత భూమిలో అక్రమ షెడ్డు..





బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ నిషేధిత జాబితా 22-ఎ లో అక్రమ షెడ్డు..



GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

Office of the Tahsil,
Gandimaisamma-Dundigal Mandal.

Dated:07.05.2024.

No.B/528/2024

NOTICE UNDER SECTION 7 OF
A.P. LAND ENCROACHMENT ACT III OF 1905

To
Kum. Gaddam Sahiti Reddy D/o. G.Surender Reddy

Whereas you are reported to be un-authorized occupation of the land specified in the scheduled below, which is the property of Government. You are hereby given notice that if you desire so you may, before show cause either in person or in writing before me/the Collector why you should not addition to the full assessment on the land under section (3) (1) of the Act to the rate prescribed by or under section 3 (ii) of the act to charged a penalty for such occupation under section 5 of Act III of 1905 or and be subjected to eviction from the land and things deposited there on under section 6 of the said Act.

| Name of Village | Sy. No. and Sub-Division | Description of land | Total extent Ac-gts., | Encroached extent Ac-gts., | Nature of Occupation |
|---|---|---|---|---|---|
| Bahadurpally | 227 | Poramboke | 353-35 | 400 sq.yds (approx) | (01) Shed |

In view of the above the Girdawar of this office are directed to service and to return the served copy.

Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

9951944277

బహుదూర్‌పల్లి సర్వే నెం 227 లో అక్రమ షెడ్డుకు దుండిగల్ తహశీల్దార్.. చర్యలు శూన్యం..

## మున్సిపల్ నోటీసుల జారీలోనూ వివక్షత....?

ప్రభుత్వ భూములు- నిషేధిత భూముల్లో రెవెన్యూ పర్యవేక్షణ-జోక్యం కొద్దిసేపు పక్కకు పెడితే..! టౌన్‌ప్లానింగ్ విభాగంలో "అక్రమ నిర్మాణాలు-అక్రమ షెడ్ల"కు నోటీసుల జారీ వ్యవహారంలో అధికారులు కొంత వివక్షత చూపిస్తున్నారని వాళ్ళంతట వాళ్ళే స్పష్టతను ఇస్తున్న ఘటనలు దుండిగల్ సర్కిల్‌లో కోకొల్లలు.. టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారుల ఉద్దేశం ఏదైనా కావచ్చు..! ఇలాంటి వివాదస్పద నిషేధిత భూముల్లో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలకు నోటీసుల జారీ ప్రక్రియ ఒకేవిధంగా ఉండాలి.. కానీ కొన్నిచోట్ల (సర్వే నెం.168-120) మాత్రమే దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇస్తున్నట్టు సిబ్బంది చెబుతున్న అంశంతో స్పష్టమవుతుంది.. కానీ మరికొన్ని చోట్ల (గాగిల్లాపూర్ భూదాన్ భూమిలో- 227 ప్రభుత్వ భూమిలో) అక్రమ షెడ్లకు నోటీసుల విషయాన్ని టౌన్‌ప్లానింగ్ అధికారులతో ప్రస్తావించగా అది రెవెన్యూ శాఖ పరిధిలోని భూమిగా పేర్కొంటూ, తమకు సంబంధం లేదన్న సందర్భాలు ఉన్నాయి.. దీనిని ఈ రెండు శాఖల వైఫల్యంగా భావించాలా..? కావాలనే తప్పించుకునే ధోరణితో ఒకరిపై ఒకరు నిందారోపణలు చేసుకుంటున్నారా..? అనే విషయాన్ని ఉన్నతాధికారులే తేల్చాలి..

## దొమ్మర పోచంపల్లిలో నిషేధిత భూముల్లో..

దుండిగల్ సర్కిల్-59 సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి దొమ్మర పోచంపల్లి గ్రామ శివారు గండిమైసమ్మ సర్వే నెం.168, 120 తోపాటు మరికొన్ని భూములను ప్రభుత్వం 'పిఓటి' యాక్ట్ 1977 ప్రకారం, '22-ఎ నిషేధిత జాబితా'లో ఉంచింది.. సంబంధిత ఈ భూముల్లో ఎలాంటి, రిజిస్ట్రేషన్‌లు, నిర్మాణాలు చేపట్టుకూడదని స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి.. అయినప్పటికీ భూ పరిరక్షణపై రెవెన్యూ పర్యవేక్షణ లోపం..! మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల అలసత్వం స్పష్టతను ఇస్తుంది.. ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే ప్రమాదకర బహుళ అంతస్తులు నిర్మించడం, సంబంధిత అధికారులు నియంత్రించకుండా అవగాహనా రాహిత్యంతో వ్యవహరిస్తున్నారా..? లేక ముడుపులకే ప్రాధాన్యత ఇస్తున్నారా..? అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి..

- 3 పేజి తరువాయి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మండలంలో 'పిఓటి' యాక్ట్ 1977 ప్రకారం 22-ఎ నిషేధిత భూములకు భద్రత లేకుండా పోతోంది.. పరిరక్షించాల్సి రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే కొంత కబ్జాలకు గురవుతుంటే..! మరికొన్ని భూములు రెవెన్యూ వ్యవస్థలో చీడ పురుగుల్లా దాపురించిన కొందరు అవినీతి అధికారుల చేతివాటానికి రూ.వేలకోట్లు విలువైన ప్రభుత్వ భూములు ధారాదత్తం చేస్తున్నారనే విమర్శలు తలెత్తుతున్నాయి.. దుండిగల్ గండిమైసమ్మ మండలం బహుదూర్‌పల్లి సర్వే నెం.227లోని 353.35 ఎకరాల సర్కారీ పోరంబోకు భూమిలో సుమారు 200 ఎకరాలకు పైచిలుకు భూమిని "22-ఎ నిషేధిత" జాబితాలో, హైకోర్టు పరిధిలో ఉండగానే ధరణి రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ వివాదస్పదంగా మారింది.. ఈ వ్యవహారంలో "సీసీఎల్ఏ కమిషనర్ మొదలుకొని "కలెక్టర్‌లు- తహశీల్దార్"ల నేతృత్వంలో ఈ అక్రమ వ్యవహారాన్ని విజయవంతం చేయడం వెనుక, పథకం ప్రకారమే జరిగినట్లు తెలుస్తోంది.. గాగిల్లాపూర్ భూదాన్ భూమిలో పలు సర్వే నెంబర్‌లు- దొమ్మర పోచంపల్లిలో సర్వే నెంబర్ 156, 168, 120 ప్రభుత్వ భూములు నేటికీ "22-ఎ నిషేధిత" జాబితాలో ఉండగానే..తాజాగా అక్రమ భారీ షెడ్లు, ఎలాంటి పర్మిషన్‌లు లేకుండా, బహుళ అంతస్తుల నిర్మాణాలు వెలుస్తుండటానికి సంబంధిత రెండు శాఖల అధికారులు, ఉన్నతాధికారులు ఎలాంటి "థియరి" చెబుతారో చూడాలి.. ఈ ఆక్రమణలు-అక్రమ కట్టడాలపై వార్తా కథనాలతో నిత్యం, ట్విట్టర్ ద్వారా, వాట్సప్ ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ప్రయోజనం శూన్యం.. పై అధికారులకు తెలియకుండా ఇంత పెద్ద కుంభకోణం స్థానిక అధికారులకు సాధ్యమేనా అనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి..

## రెండు శాఖల సమన్వయం లోపం..!

ఇలాంటి భూముల్లో వెలుస్తున్న "అక్రమ భారీ షెడ్లు- బహుళ అంతస్తుల నిర్మాణాలపై" చర్యలు ఎవరు తీసుకోవాలి..? 'రెవెన్యూ-మున్సిపల్' ఎవరి బాధ్యత వారు సక్రమంగా నిర్వర్తిస్తున్నారా..? అంటే అదేమి లేదనేది స్పష్టంగా కనిపిస్తుంది.. ఒకవేళ ఈ రెండు శాఖల సమన్వయంతో చేపట్టాల్సిన ఎవరి విధులు వారు నిర్వర్తిస్తే..! "నిషేధిత భూముల్లో" ఈ ప్రమాదకర అక్రమ నిర్మాణాలు జరిగేవా..? వీటికీ ఎవరు బాధ్యత వహిస్తారు..? అక్రమ నిర్మాణాల బాధ్యత మున్సిపల్ అధికారులదని రెవెన్యూ భావిస్తుండగా..! నిషేధిత భూముల్లోని అక్రమ కట్టడాలు తమకు ఎందుకు అనే ధోరణితో టౌన్‌ప్లానింగ్ అధికారులు భావిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి..



22-ఎ నిషేధిత జాబితాలో ఉన్న డి.పోచంపల్లి 120లో అక్రమ బహుళ అంతస్తులు..

డి.పోచంపల్లి సర్వేర నెం.120 ప్రభుత్వ భూమిని 22-ఎ నిషేధిత జాబితాలో ఈ నిర్మాణం..




గాగిల్లాపూర్ 22-ఎ నిషేధిత భూమిలో అక్రమ షెడ్డు..



# కార్పొరేట్ స్కూల్స్ కు దీటుగా సర్కారీ

## అడ్మిషన్ల కోసం ఎగబడిన పేరంట్స్

**నల్గొండ, ఏప్రిల్ 7, పెన్ పవర్:** ల్గొండ జిల్లా కేంద్రంలోని బొట్టుగూడ కోమటిరెడ్డి ప్రతీక్ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ల కోసం తల్లిదండ్రులు ఎగబడుతున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత నిధులతో కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేసిన ఈ పాఠశాలలో స్మార్ట్ క్లాసులు, ఏఐ బోధన, డిజిటల్ ల్యాబ్స్ వంటి అత్యాధునిక వసతులు ఉండటంతో ప్రైవేట్ స్కూళ్లను వదిలి ఇక్కడ చేర్పించేందుకు పిల్లల తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. సీట్లు పరిమితంగా ఉండటంతో అడ్మిషన్ల కోసం భారీగా రద్దీ నెలకొంది. ఉదయం నుంచే స్కూల్ గేటు ముందు క్యూలైన్లలో వేచి ఉంటున్నారు.గవర్నమెంట్ స్కూల్స్ అంటే శిథిలావస్థలో ఉన్న భవనాలు, అరకొర వసతులు అనే ముద్ర ఇప్పటికీ ఉంది. ప్రస్తుత కాలంలో చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ స్కూళ్లలో చదివించేందుకు ఇష్టపడటం లేదు. అప్పు చేసైనా సరే.. ప్రైవేటు స్కూళ్లకు పంపించాలనే ఆలోచనలో తల్లిదండ్రులు ఉంటున్నారు. కానీ నల్గొండలోని ఓ గవర్నమెంట్ స్కూల్ మాత్రం అందుకు భిన్నం. బొట్టుగూడ కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పేరెంట్స్ అభిప్రాయాన్ని పూర్తిగా చెరిపివేసింది. ఈ స్కూల్‌లో అడ్మిషన్ కోసం విపరీతమైన పోటీ ఉంటుంది. ప్రస్తుతం ఈ పాఠశాలలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా.. ఒక సీటు సంపాదించడం కోసం తల్లిదండ్రులు పడుతున్న తాపత్రయం చూస్తుంటే కార్పొరేట్ స్కూళ్లు కూడా దిగదుడుపే అనిపిస్తోంది. ఇవాళ తెల్లవారుజాము నుంచే స్కూల్ గేటు ముందు తల్లిదండ్రులు, విద్యార్థులు భారీ క్యూ లైన్లలో వేచి చూడటం ఇక్కడి విద్యా ప్రమాణాలకు నిదర్శనంగా నిలుస్తోంది.రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన కుమారుడి జ్ఞాపకార్థం ఈ పాఠశాలను సొంత నిధులతో అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దారు. కేవలం భవన నిర్మాణమే కాకుండా, విద్యాబోధనలో కూడా విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. ఇక్కడ విద్యార్థులకు స్మార్ట్ క్లాస్ రూమ్‌లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బోధన, అత్యాధునిక డిజిటల్ ల్యాబ్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ ఉపాధ్యాయుల అనుభవజ్ఞులైన బోధనతో పాటు, అధునాతన సాంకేతికత తోడవడంతో విద్యార్థుల భవిష్యత్తుకు ఇక్కడ బలమైన పునాది పడుతోందని తల్లిదండ్రులు భావిస్తున్నారు.చదువుతో పాటు విద్యార్థుల శారీరక దృఢత్వం కోసం విశాలమైన క్రీడా మైదానాన్ని కూడా ఏర్పాటు చేశారు. అలాగే, పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం నాణ్యంగా ఉండటంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ఇక్కడ చేర్పించేందుకు పోటీ పడుతున్నారు. నల్గొండ జిల్లా నుంచే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుంచి కూడా దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. ఇది కేవలం ప్రభుత్వ పాఠశాల కాదని.... కార్పొరేట్ స్థాయికి దీటైన ఒక విశ్వవిద్యాలయంలా ఉందని క్యూలో నిలబడిన ఒక తండ్రి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.సీట్లు పరిమితంగా ఉండటం, డిమాండ్ విపరీతంగా పెరగడంతో

పాఠశాల యాజమాన్యానికి అడ్మిషన్ల నిర్వహణ పెద్ద సవాలుగా మారింది. మంత్రి విజన్, అధికారుల పర్యవేక్షణ, ఉపాధ్యాయుల కృషి వెరసి ఈ పాఠశాల నేడు ఒక కార్పొరేట్ స్కూల్‌గా నిలిచింది. ప్రభుత్వ విద్యపై ప్రజల్లో నమ్మకం పెంచడమే కాకుండా.. విద్యా విప్లవానికి నల్గొండలోని కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సాక్షిగా నిలుస్తోందని విద్యావేత్తలు ప్రశంసిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలను తలుచుకుంటే భయపడే రోజులు పోయి.. గర్వంగా చేర్పించే రోజులు వచ్చాయని అంటున్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## మహబూబాబాద్ జిల్లాలో మూడు రోజుల పాటు మోస్తరు వర్షాలు

**మహబూబాబాద్, ఏప్రిల్ 7 పెన్ పవర్:** మహబూబాబాద్ జిల్లా ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు జిల్లాలో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మూడు రోజుల తర్వాత గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నెల 10 నుంచి పొడి వాతావరణం నెలకొనే ఛాన్స్ ఉందని వెల్లడించింది.

## ఆడపిల్ల పుట్టిందని వేధింపులు.. భర్తపై భార్య ఫిర్యాదు



**మెదక్, ఏప్రిల్ 7(పెన్ పవర్:**మెదక్ జిల్లా కేంద్రంలో ఆడపిల్ల పుట్టిందని భార్యను కాపురానికి వద్దంటున్న భర్తపై కేసు నమోదైంది. మామిండ్ల సురభికి 2023లో మెదక్‌కు చెందిన రాహుల్‌తో వివాహం జరిగింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, రూ. 15 లక్షల కట్నం ఇచ్చినప్పటికీ, పెళ్లైన 3 నెలల నుంచే అదనపు కట్నం కోసం వేధింపులు ప్రారంభమయ్యాయి. ఇప్పుడు ఆడపిల్ల పుట్టడంతో తనను ఇంటికి రానివ్వడం లేదని, న్యాయం చేయాలని ఆమె పోలీసులను ఆశ్రయించింది.

## కులం పేరుతో దూషణ.. గురుకుల విద్యార్థుల రహదారిపై ధర్నా

**నర్సాపూర్, ఏప్రిల్ 7పెన్ పవర్:**మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని బాలుర గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాల విద్యార్థులు మంగళవారం జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. ప్రిన్సిపాల్ ప్రణయ్ కుమార్, ఉపాధ్యాయుడు ఉదయ్ తమను కులం పేరుతో పదేపదే దూషిస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. ఈ నిరసన కారణంగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విద్యార్థుల ఆరోపణలు, నిరసన కారణంగా రోడ్డుపై ట్రాఫిక్ స్తంభించింది.

## జక్కాపూర్ లో మోడీ ఫోటో ఏర్పాటు, దేశభక్తికి పిలుపు

**సిద్దిపేట, ఏప్రిల్ 7పెన్ పవర్:** సిద్దిపేట జిల్లా, జక్కాపూర్ గ్రామపంచాయతీలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోను గ్రామ బీజేపీ నాయకులు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం దేశభక్తిని పెంపొందించడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించబడింది. ప్రధానమంత్రి చేపడుతున్న పథకాలు గ్రామీణ ప్రాంతాల పురోగతికి దోహదపడుతున్నాయని, ప్రజలు సంక్షేమ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సిద్దిపేట గురుకుల విద్యార్థులు ఫర్టిలైజర్ షాపు సందర్శన

**గజ్వేల్, ఏప్రిల్ 7(పెన్ పవర్:** సిద్దిపేటలోని తెలంగాణ గురుకుల బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు, ప్రిన్సిపల్ కె. విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒకేషనల్ కోర్సులో భాగంగా మంగళవారం ఉదయం 10 గంటలకు దుర్గాదేవి ఫర్టిలైజర్ షాపును సందర్శించారు. షాపు యజమానిని కలిసి మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థులు కొత్త విషయాలను నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ట్రైనర్ మానస, అధ్యాపకులు వెంకటేష్ చారి, నగేష్ పాల్గొన్నారు.

## పోలీస్ వాహనాల నిర్వహణ అత్యంత కీలకం



**గద్వాల, ఏప్రిల్ 7పెన్ పవర్:**జోగులాంబ జోన్ డిఐజీ ఎల్ఎస్ చౌహాన్, పోలీస్ శాఖలో వాహనాల నిర్వహణ కీలకమని, అత్యవసర పరిస్థితుల్లో వాహనాలు సిద్ధంగా ఉండటం అవసరమని అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో మోటార్ ట్రాన్సపోర్ట్ పూల్ నందు పోలీస్ వాహనాల మరమ్మత్తుల కోసం ఉపయోగించే 'టూ పోస్ట్ హైడ్రాలిక్ లిఫ్ట్' ను జిల్లా ఎస్పీ జానకి ఆధ్వర్యంలో ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఈ హైడ్రాలిక్ లిఫ్ట్ వలన వాహనాలను సులభంగా, తక్కువ సమయంలో మరమ్మత్తు చేయవచ్చని, దీనివల్ల సమయం, శ్రమ ఆదా అవుతాయని, పోలీస్ వాహనాల పనితీరు మెరుగుపడి ఫీల్డ్ డ్యూటీలలో సమర్థవంతంగా సేవలందించవచ్చని తెలిపారు. జిల్లా ఎస్పీ జానకి మాట్లాడుతూ, ఈ సదుపాయంతో మోటార్ ట్రాన్సపోర్ట్ పనితీరు మెరుగుపడి వాహనాల మెయింటెనెన్స్ వేగవంతం అవుతుందని అన్నారు.

ఎమ్మెల్యే కే.పి వివేకానందకు వినతిపత్రం అందజేస్తున్న కోలా శ్రీకాంత్ ముదిరాజ్..



# కుత్బుల్లాపూర్‌లో గ్రంథాలయాల కోసం వినతిపత్రం..

### యువత భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని బీఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి..

- బీఆర్ఎస్ యువనాయకుడు కోలా శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో..
- కుత్బుల్లాపూర్--దుండిగల్ మండలాల్లో పబ్లిక్ లైబ్రరీల కొరతపై ప్రస్తావన..
- బిఆర్ఎస్ నేతల బృందం ఎమ్మెల్యే కె.పి వివేకానందకు వినతిపత్రం సమర్పణ..
- చదువు కోసం నగరానికి వెళ్లాల్సిన పరిస్థితి, ప్రైవేట్ స్టడీ హాల్స్‌పై ఆధారం..
- "గ్రంథాలయాలు మానసిక స్థైర్యానికి కేంద్రాలు" స్పందించిన ఎమ్మెల్యే..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఏప్రిల్ 7:** వేగంగా అభివృద్ధి చెందుతున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ముఖ్యంగా పబ్లిక్ లైబ్రరీల కొరతపై బీఆర్ఎస్ యువ నాయకుడు కోలా శ్రీకాంత్ ముదిరాజ్, పలువురు పార్టీ నేతలు, స్థానికులతో కలిసి, బీఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కే.పి. వివేకానందకి వినతిపత్రం అందజేశారు.. నియోజకవర్గంలోని యువతకు పబ్లిక్ లైబ్రరీలు లేవని, పలుచోట్ల గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.. ఈ నేపథ్యంలో, బిఆర్ఎస్ నాయకుడు కోల శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రతినిధుల బృందం ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.. వినతిపత్రంలో కుత్బుల్లాపూర్–దుండిగల్ మండలాల్లో ఆధునిక పబ్లిక్ లైబ్రరీలు ఏర్పాటు చేయాలని కోరారు.. పరిశ్రమలు, నివాస కాలనీలు వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, విద్యార్థులకు అవసరమైన చదువుకొనే వాతావరణం అందుబాటులో లేకపోవడం తీవ్ర సమస్యగా మారిందని వారు పేర్కొన్నారు..

#### మధ్యతరగతి- పేద కుటుంబాలే..

ప్రస్తుతం కుత్బుల్లాపూర్ నుండి విద్యార్థులు నగర కేంద్రాలకు వెళ్లడం, లేదా ఖరీదైన ప్రైవేట్ స్టడీ హాల్స్‌పై ఆధారపడాల్సి వస్తోందని వినతిపత్రంలో ప్రస్తావించారు. ఇది మధ్యతరగతి, పేద కుటుంబాలపై అదనపు భారం మోపుతోందని వివరించారు. గ్రంథాలయాల అవసరాన్ని వివరించుతూ వారు మూడు కీలక అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు.. నిశ్శబ్ద అధ్యయన వాతావరణం, పోటీ పరీక్షలు, బోర్డు పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఈ లైబ్రరీ కీలకం.. పుస్తకాలు, డిజిటల్ వనరులు అందరికీ అందుబాటులో లేని వనరులు ఒకేచోట లభిస్తాయని అన్నారు.. సమాజ అభివృద్ధి కేంద్రాలు– చదవడం, జీవితాంతం నేర్చుకోవడం ప్రోత్సహించే వేదికలుగా లైబ్రరీలు నిలుస్తాయి..

#### గ్రంథాలయాల అంశాన్ని పరిశీలిస్తాం: ఎమ్మెల్యే కే.పి.వివేకానంద..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.పి వివేకానంద మాట్లాడుతూ, "గ్రంథాలయాలు మనోవిజ్ఞాన పెంపుదలకు నిలయాలుగా పేర్కొన్నారు.. ప్రతి ఒక్కరూ కొంత సమయం గ్రంథాలయాల్లో గడిపితే విజ్ఞానం మాత్రమే కాదు, మానసిక స్థైర్యం కూడా పెరుగుతుందని" తెలిపారు.. అదేవిధంగా, కుత్బుల్లాపూర్‌ను మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రజా అవసరాలను ప్రాధాన్యంగా తీసుకుంటున్నామని, గ్రంథాలయాల ఏర్పాటు అంశాన్ని త్వరలోనే పరిశీలిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు కోలా శ్రీకాంత్ ముదిరాజ్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, విక్రమ్ రెడ్డి, కేశవ్ యాదవ్, యోగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మచిలీపట్నంలో ఆదర్శ ప్రేమ వివాహం

### - ప్రేమకు కొత్త నిర్వచనం

**హైదరాబాద్, ఏప్రిల్ 7, పెన్ పవర్:** మచిలీపట్నంలో ఒక యువతి తన ప్రేమను నిలబెట్టుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలిచింది. ప్రేమకు రూపం, ఎత్తు, అందం వంటి భేదాలు లేవని, కులం -మతం కూడా అడ్డుకావని ఈ జంట మరోసారి నిరూపించింది. రాజుపేటకు చెందిన యువతి, మరుగుజ్జు వ్యక్తిని ప్రేమించి వివాహం చేసుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అదే ప్రాంతానికి చెందిన వేముల శశి మరియు ఓ ముస్లిం యువతి మధ్య 9వ తరగతిలో ప్రారంభమైన స్నేహం క్రమంగా ప్రేమగా మారి, ఇప్పుడు వివాహ బంధంగా మారింది. యువకుడు జిల్లా కోర్టులో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తుండగా, యువతి మెడికల్ షాప్‌లో పనిచేస్తోంది. ప్రేమలో ఎలాంటి అడ్డంకులు లేవని నమ్మిన ఈ జంట తమ నిర్ణయంపై నిలబడింది.అయితే ఈ ప్రేమ వివాహానికి పెద్దల అంగీకారం లభించలేదు. యువతి తల్లిదండ్రులు, బంధువులు ఈ వివాహానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీనితో యువజంటకు కుటుంబ సభ్యుల నుండి ఒత్తిడి పెరిగింది.తమ ప్రేమను కాపాడుకోవాలనే ఉద్దేశంతో యువజంట ఇనుకుదురుపేట పోలీసులను

ఆశ్రయించింది. తమకు భద్రత కల్పించాలని పోలీసులను కోరింది. ప్రేమకు హద్దులు లేవని, నిజమైన అనుబంధం ఉంటే ఎలాంటి అడ్డంకులు ఎదురైనా దాటవచ్చని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది



# గుండ్రాతి మడుగు అంజన్నకు ప్రత్యేక పూజలు








**గార్ల, పెన్ పవర్, ఏప్రిల్ 7:** మహబూబాబాద్ జిల్లా గుండ్రాతి మడుగు గ్రామంలో స్వయంభు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు రంగ భట్టర్ ఆధ్వర్యంలో స్వామి వారికి విశేష పూజలు చేపట్టారు. స్వయంభు ఆంజనేయస్వామి వారిని దర్శించుకునేందుకు పరిసర ప్రాంతాల నుండి వందలాది మంది భక్తులు తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే దేవాలయ ఆవరణలో ఉన్న శ్రీ సీతారాముడు, శివుడు, గణపతి తదితర దేవతామూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

# డిల్లీ యూనివర్సిటీ విద్యార్థుల అంశంపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ జోక్యం

**8 వారాల్లో చర్యలు తీసుకోవాలని ఆదేశం**






**హైదరాబాద్, పెన్ పవర్, ఏప్రిల్ 7:** డిల్లీ యూనివర్సిటీ విద్యార్థులకు సంబంధించిన అంశంపై వచ్చిన ఫిర్యాదును జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) స్వీకరించి, సంబంధిత అధికారులకు పంపింది. ఫిర్యాదును సభావట్ కళ్యాణ్ న్యాయ శాస్త్ర విద్యార్థి, ఢిల్లీ విశ్వవిద్యాలయం సమర్పించగా, దానిని కమిషన్ 2026 ఏప్రిల్ 7న పరిశీలించింది.

ఫిర్యాదు విషయాన్ని గమనించిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ, సంబంధిత అధికార సంస్థకు కేసును బదిలీ చేసి, 8 వారాల లోపు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అలాగే, ఈ ప్రక్రియలో ఫిర్యాదుదారుని/బాధితుని భాగస్వామ్యం కల్పించి, తీసుకున్న చర్యలపై సమాచారం అందించాలని సూచించింది. కమిషన్ ఆదేశాల మేరకు ఫిర్యాదు ప్రతిని సంబంధిత అధికారులకు పంపినట్లు తెలిపింది.

కేసు నెం: 823/30/0/2026 గా నమోదు చేయబడింది.విద్యార్థుల హక్కులు, సంక్షేమం, మరియు ఉన్నత విద్యాసంస్థల్లో బాధ్యతాయుత వ్యవహారంపై ఇది ఒక ముఖ్యమైన పరిణామంగా భావిస్తున్నారు.

# పోలీస్ నిర్బంధంలో ప్రతిపక్ష నాయకులు

**గార్ల, పెన్ పవర్, ఏప్రిల్ 7:**

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలో మున్నేరు పాలేరు లింకు కెనాల్ సర్వే కోసం మున్నేరు జలసాధన కమిటీ ముఖ్య నాయకులతో పాటు తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది విశ్వ జంపాలను మంగళవారం తెల్లవారుజామున గార్ల పోలీసులు అక్రమ అరెస్టులు చేసి గార్ల పోలీస్ స్టేషన్లో నిర్బంధంలో ఉంచారు.

ఈ అక్రమ నిర్బంధ అరెస్టులను నిరసిస్తూ విశ్వ జంపాల అన్న పానీయాలను ముట్టకుండా పోలీస్ స్టేషన్లోనే నిరసన చేపట్టారు.



కాంగ్రెస్ ప్రభుత్వం మున్నేరు నీళ్లను మున్నేరు పరివాహక ప్రాంతానికి ఇవ్వకుండా పాలేరుకు తరలించేందుకు జీవో 98 విడుదల చేసింది. ఈ అక్రమ లింకు కెనాల్ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 204 కోట్లను కేటాయించింది. గార్ల మండలంలో ఒక ఎకరానికి కూడా నీరు ఇవ్వకుండా పాలేరుకు తరలించి అక్కడనుండి ఎన్ఎస్పి కాల్వ ద్వారా సత్తుపల్లి వరకు, సూర్యాపేట వరకు ఈ నీళ్లను తరలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ప్రయత్నిస్తున్నారు. గత మూడు నెలలుగా మున్నేరు జల సాధన కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రతిపక్ష పార్టీల, ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ గార్ల మండలంలో ఉద్యమాలు చేస్తున్నారు. మంగళవారం నాడు రెవిన్యూ అధికారులు పోలీస్ పహారాలో సర్వే చేస్తున్నారు. మున్నేరు పాలేరు లింకు కెనాల్ సర్వేను అడ్డుకుంటారని గార్ల మండలంలోని వివిధ పార్టీల నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. మున్నేరు పాలేరు లింక్ కెనాల్ సర్వే కోసం గార్ల మండలంలో వివిధ పార్టీల ప్రజా సంఘాల మున్నేరు జల సాధన కమిటీ నాయకుల ముందస్తు అరెస్టులలో భాగంగా టిఆర్ఎస్ గార్ల మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ జంపాల, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కట్టేబోయిన శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు జడ సత్యనారాయణ, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, టిఆర్ఎస్ నాయకులు పానుగంటి రాధాకృష్ణ, న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గుగులోతు సక్రు, టిడిపి నాయకులు కత్తి సత్యం, టిఆర్ఎస్ మండల నాయకులు శీలంశెట్టి రమేష్, బిజెపి మండల నాయకులు వాంకుల శ్రీకాంత్ లను తెల్లవారుజామున ఇండ్ల వద్ద నుండి అరెస్ట్ చేసి గార్ల పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గార్ల మండల ప్రజలకు తీవ్ర అన్యాయం కలిగించే మున్నేరు పాలేరు లింకు కెనాల్ నిర్మాణాన్ని రద్దు చేయాలని, గార్ల మండల ప్రజలకు గ్రావిటీ ద్వారా సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.

అక్రమ అరెస్టులను నిరసిస్తూ గార్ల మండల కేంద్రంలో అన్ని పార్టీల నాయకులు ప్రజలు నిరసన ప్రదర్శన నిర్వహించి అక్రమ అరెస్టులను ఖండించారు. మున్నేరు పాలేరు లింకు కెనాల్ రద్దయ్యే వరకు ప్రజా పోరాట కొనసాగుతుందని తెలిపారు.

# ఎమ్మెల్యే ను కలిసిన జిల్లా సెక్రటరీ మండరాము గౌడ్



**గార్ల, పెన్ పవర్, ఏప్రిల్ 7:** మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతనంగా సెక్రటరీగా నియమితులైన మండ రాము గౌడ్ మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు పార్టీ బలోపేతం కోరికు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సాగాల్సిన పార్టీ కార్యక్రమాలపై రాము గౌడ్ కు ఎమ్మెల్యే సలహాలు సూచనలు చేశారు అనంతరం గార్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి పదవి కొరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోత్ శ్రీనివాస్ ఎమ్మెల్యేకు దరఖాస్తు అందజేశారు గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీ బలోపేతం కొరకు అహర్నిశలు పనిచేస్తున్నానని గార్ల మండల అధ్యక్ష పదవికి నేను అర్హుడనని తమ వంతుగా కృషి చేయాలని ఎమ్మెల్యేను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లాయర్ విశ్వ



**గార్ల, పెన్ పవర్, ఏప్రిల్ 7:** మహబూబాబాద్ జిల్లా గార్ల మున్నేరు జలసాధన కమిటీ నాయకుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఉదయం నుంచి అన్నం మెతుకు ముట్టకుండా సుక్క మంచినీరు తీసుకోకుండా లాయర్ జంపాల విశ్వ నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం మండల పరిధి దుబ్బగూడం పరిధిలోని మున్నేరు పాలేరు లింక్ కెనాల్ సర్వేలు నిర్వహించనున్న కారణంగా, ముందస్తు మున్నేరు జలసాధన కమిటీ నాయకులను ఉదయం అరెస్టు చేశారు. అన్న పానీయాలు తీసుకొని కారణంగా లాయర్ జంపాల విశ్వ నీరసించి పోయాడు. దీంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాన్ని ఎడారిగా మార్చకుండా అసంబద్ధ 98 జీవోను రద్దుచేసి, 1076 ఉత్తర్వుల ప్రకారం ముల్కనూరు పరిధిలో మున్నేరు ప్రాజెక్టు నిర్మించి సాగు తాగునీరు ప్రజలకు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జంపాల విశ్వ వెంట ఆయన సతీమణి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ చంటి తదితరులు ఉన్నారు.

# ఖమ్మం జిల్లాకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ

**వైరా, ఏప్రిల్ 7 పెన్ పవర్:** భద్రాద్రి, ఖమ్మం జిల్లాల ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు ఈ జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మూడు రోజుల తర్వాత ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నెల 10 నుంచి పొడి వాతావరణం నెలకొనే ఛాన్స్ ఉందని వెల్లడించింది.

# ఖమ్మంలో సీపీఎం పార్టీ వాచ్‌మెన్ కామ్రేడ్ బీరెల్లి వెంకటేశ్వర్లు కన్నుమూత

**పాలేరు, ఏప్రిల్ 7 పెన్ పవర్:** ఖమ్మం నగరంలో సీపీఎం పార్టీ ఆఫీసులో వాచ్‌మెన్‌గా, సైకిల్‌పై నవ తెలంగాణ పేపర్ బాయ్‌గా సుదీర్ఘ సేవలు అందించిన కామ్రేడ్ బీరెల్లి వెంకటేశ్వర్లు (70) మంగళవారం ఖమ్మంలో అనారోగ్యంతో మరణించారు. ఆయన అంత్యక్రియలు స్వగ్రామం వైరా మండలం రెబ్బవరం గ్రామంలో సాయంత్రం నిర్వహించనున్నారు. పలువురు నాయకులు ఆయనకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కార్మికులు బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు

**సత్తుపల్లి, ఏప్రిల్ 7 పెన్ పవర్:** మంగళవారం మధిర ఆర్టీసీ డిపోలో ఉద్యోగులు ఆర్టీసీ పరిరక్షణ దినాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఆర్టీసీ ఆస్తులను కాపాడాలని, బస్ భవనంలోని ఏ బ్లాక్ పై ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని, ఉమ్మడి ఆస్తులపై నిర్ణయాలను సక్రమంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యుత్ బస్సులను ఆర్టీసీలకే అవకాశం కల్పించాలని కోరారు.

## చర్లపాలెం మహిళా సమైక్య భవనానికి శంకుస్థాపన

**జనగామ, ఏప్రిల్ 7 పెన్ పవర్:** ఉమ్మడి వరంగల్ జిల్లా, జనగాం, పాలకుర్తిలోని చర్లపాలెం గ్రామంలో మహిళా సమైక్య భవన నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన జరిగింది. సుమారు 10 లక్షల రూపాయల ఈజీఎస్ నిధులతో నిర్మించబడే ఈ భవనం మహిళల సమావేశాలు, శిక్షణ, స్వయం ఉపాధికి కేంద్రంగా మారనుంది. గ్రామ సర్పంచ్ ధర్మారపు మహేందర్, ఉపసర్పంచ్ జనగా రవీందర్ రెడ్డి భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి బాలుడు మృతి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 7(పెన్ పవర్:** బెల్లంపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బ్రాంచి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కొల్లూరి రాజేశ్ (15) తాళ్లగురిజాల గ్రామ శివారులోని కుంటలో స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి నీట మునిగి మృతి చెందాడు. ఈత రాకపోవడంతో అతను మునిగిపోగా, స్థానికులు గమనించి వెంటనే 108కు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఈఎంటి దుర్గం కిష్టయ్య, పైలెట్ ఒద్దిరాజేశం మృతదేహాన్ని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**ఆదిలాబాద్, ఏప్రిల్ 7పెన్ పవర్:** ఆదిలాబాద్ పట్టణంలోని బాలక్ మందిర్ పాఠశాలలోని పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ రాజర్షిషా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును పర్యవేక్షించిన ఆయన, కేంద్రంలోని వసతులపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నిబంధనల ప్రకారం పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ తనిఖీలో తహసిల్దార్ శ్రీనివాస్, ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ ను సందర్శించిన ఎమ్మెల్యే

**బోథ్, ఏప్రిల్ 7పెన్ పవర్:** ఉట్నూర్ మండలం కేబీ కాంప్లెక్స్ లోని స్పోర్ట్స్ స్కూల్ ను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కిచెన్ రూమ్, ఆహార సామాగ్రిని పరిశీలించి, విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని, మెనూ ప్రకారమే క్రమం తప్పకుండా టిఫిన్స్ పెట్టాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్లే గ్రౌండ్ లో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వార్డెన్ గంగారం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిర్మల్‌కు ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఏటీసీ మంజూరుపై ఎమ్మెల్యే హర్షం

**నిర్మల్, ఏప్రిల్ 7పెన్ పవర్:** నిర్మల్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మరియు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు కావడంపై ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. గతంలో తాను చేసిన విజ్ఞప్తికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. సుమారు 25 ఎకరాల్లో నిర్మించనున్న ఈ స్కూల్ వల్ల అన్ని వర్గాల విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని, ఐటీఐని ఏటీసీగా మార్చడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు.

## గుండెపోటుతో మూడో తరగతి బాలుడు మృతి

**జగిత్యాల, ఏప్రిల్ 7పెన్ పవర్:** జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల గ్రామంలో గుండెపోటుతో మూడో తరగతి చదువుతున్న పదేళ్ల బాలుడు నిషాంత్ మృతి చెందాడు. ఏప్రిల్ 6న తల్లిదండ్రులతో కలిసి పొలం సమీపంలోని శివాలయానికి వెళ్లిన నిషాంత్‌కు అన్నదాన కార్యక్రమం జరుగుతుండగా ఫిట్స్ వచ్చాయి. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే తీవ్ర గుండెపోటుతో బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. దీంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## వంతడుపుల గ్రామంలో ఆలయ నిర్మాణానికి భారీ విరాళం



**కరీంనగర్, ఏప్రిల్ 7పెన్ పవర్:** రాజన్న సిరిసిల్ల జిల్లా మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామంలో శ్రీ సుంకపాక మమత-సురేష్ దంపతులు సాయిబాబా, శ్రీకృష్ణ, దత్తాత్రేయ ఆలయ నిర్మాణానికి రూ. 12,500/- ఆర్థిక సహాయం అందించారు. ఈ ఆలయ నిర్మాణం సద్గురు శిరిడిసాయి ధ్యాన ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతోంది. ఈ ధార్మిక కార్యక్రమానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## 95 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు: 14 మందికి కళ్లద్దాలు అవసరం

**చొప్పదండి, ఏప్రిల్ 7పెన్ పవర్:** కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం ఆర్నకొండ జడ్పీహెచ్ఎస్ లో మంగళవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 95 మంది విద్యార్థులకు పరీక్షలు చేయగా, వారిలో 14 మందికి కళ్లద్దాలు అవసరమని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ సురేష్, ఫార్మసిస్ట్ రాజశేఖర్, ఏఎన్ఎం స్వప్న, ఉపాధ్యాయులు గంగాధర్, వెంకటేశ్వరరావు, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు 3 పెట్రోల్ బంకులు మంజూరు

**హుజూరాబాద్, ఏప్రిల్ 7పెన్ పవర్:** ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మహిళా సమాఖ్యలకు ప్రభుత్వం మూడు పెట్రోల్ బంకులు మంజూరు చేసింది. కరీంనగర్, కోరుట్ల, సిరిసిల్లలో వీటిని ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. స్థలాల ఎంపిక పూర్తయింది, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి. ప్రభుత్వ ఇంధన సంస్థలతో ఒప్పందాలు పూర్తయ్యాయి. రాష్ట్ర అవతరణ దినోత్సవం, జూన్ 2న వీటిని ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

## రైతులకు ఫ్రీగా రాజన్న కోడెల పంపిణీ

**వేములవాడ, ఏప్రిల్ 7పెన్ పవర్:** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం గోశాల నుంచి మంగళవారం రైతులకు ఉచితంగా కోడెలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులు పంపిణీ చేశారు. వ్యవసాయ పనులకు మాత్రమే ఈ కోడెలను ఉపయోగించాలని, ఇతర అవసరాలకు వాడితే చర్యలు తీసుకుంటామని సూచించారు. కోడెలు అందుకున్న రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

## ధర్పల్లిలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్



**నిజామాబాద్ రూరల్, ఏప్రిల్ 7 పెన్ పవర్:** నిజామాబాద్ రూరల్ పరిధిలోని ధర్పల్లి మండలంలో మంగళవారం ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ చెరిమెల శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎజ్జ శ్రీకాంత్ పరిశీలించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున, కార్మికులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రతి ఒక్కరూ కొలతల ప్రకారం పని చేయాలని సూచించారు. ఫీల్డ్ అసిస్టెంట్ కార్మికులకు మంచినీరు అందించాలని, అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బాలు నాయక్, ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## "మేడే"కార్యక్రమం విజయవంతం చేయండి

**ప్రపంచ కార్మిక దినోత్సవం"మే డే"స్ఫూర్తితో కార్మిక వర్గ హక్కుల సాధన కోసం ఉద్యమించాలి.**

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గురిజాల శ్రీధర్ పిలుపు.**

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఈరోజు బోయిన్పల్లి మండలం మాన్వాడ గ్రామంలో హ మాలి కార్మికుల ఆధ్వర్యంలో మే 1న జరిగే ప్రపంచ కార్మిక దినోత్సవం 140,వ, "మే డే"కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని ఈరోజు కరపత్రం విడుదల చేయడం జరిగింది.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం కార్మిక వర్గం వెట్టి చాకిరి విముక్తి కోసం, కార్మికులకు కనీస హక్కులు ఉండాలని సాగించిన వీరోచిత పోరాటం ద్వారా కార్మిక వర్గానికి కొన్ని హక్కులు వచ్చాయని ఆ పోరాటంలో ఎంతో మంది రక్తం చిందించి ప్రాణాలర్పించడం జరిగిందని ఆ పోరాటంలో అమరులైనటువంటి వారి త్యాగాల గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి కార్మిక వర్గం, కష్టజీవులు అందరూ మే 1వ తేదీన కార్మికుల హక్కుల పోరాట దినోత్సవం "మే డే"కార్యక్రమానికి మండలంలో ఉన్న కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరుగుతుంది.

కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు, వ్యాపారవేత్తలకు అనుకూలంగా కార్మిక వర్గాన్ని మళ్లీ బానిసత్వంలోకి నెట్టే విధంగా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మిక హక్కులను హరిస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చినటువంటి వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత మరియు ఇతర హామీలను అమలు చేయకుండా కార్మిక వర్గానికి నష్టం చేసే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ"మే డే"స్ఫూర్తితో కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరుగుతుంది.

మే 1వ, తేదీన జరిగే మేడే దినోత్సవం బోయిన్పల్లి మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుంది కాబట్టి, మరి ఇక్కడ ఉన్న ఈ ప్రాంతం వ్యాపారస్తులు, ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ తమ వంతు ఆర్థిక, సహాయ సహకారాలు అందించి"మే డే"కార్యక్రమాల విజయవంతంలో భాగస్వాములు కావాలని కార్మిక వర్గానికి బాసటగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గురిజాల శ్రీధర్ మరియు హ మాలీ సంఘం అధ్యక్షులు,ఎలాగాంధుల తిరుపతి, రామ్ రెడ్డి, బత్తిని కనకయ్య, కొంపల్లి పవన్, కొంపల్లి వెంకట్, బంధేలా వినోద్, ముత్తైయా, రామిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 10 నుంచి భానుడి అసలైన భగభగలు

**హైదరాబాద్, ఏప్రిల్ 7,పెన్ పవర్:**
రాష్ట్రంలో రానున్న రోజుల్లో ఎండలు దంచనున్నట్లు వాతావరణ నిపుణులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈనెల 10 నుంచి భానుడి అసలైన భగభగలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో గరిష్ఠంగా 43 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని పేర్కొంటున్నారు. మరీ ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలపై భానుడు ఉగ్రరూపం చూపనున్నాడని.. ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.ఎండాకాలం మొదలైన తర్వాత ఆకస్మిక వర్షాలు కురుస్తుండటం చూస్తూనే ఉన్నాం. అదే సమయంలో భానుడి భగభగలు కూడా నమోదు అవుతున్నాయి. వడగండ్ల వానలతోపాటు.. ఎండలు కూడా భారీగానే ఉంటున్నాయి. ఈ క్రమంలోనే పూర్తి స్థాయి వేసవి కాలం.. ఏప్రిల్ 10వ తేదీ నుంచి ప్రారంభం అవుతుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. గత కొన్ని రోజులుగా అక్కడక్కడా వర్షాలు కురిసి వాతావరణం కాస్త ప్రశాంతంగా ఉన్నప్పటికీ.. ఏప్రిల్ 10వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండిపోనున్నాయని హెచ్చరిస్తున్నారు.రానున్న 10 రోజుల్లో తెలంగాణలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 డిగ్రీల నుంచి 4 డిగ్రీలు అధికంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలపై భానుడి ప్రతాపం మరింత ఎక్కువగా ఉండనున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లోని ప్రజలు ఎండల పట్ల అలర్ట్‌గా ఉండాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు.మరీ ముఖ్యంగా సింగరేణి ప్రాంతాల్లో ఎండలు భీకరంగా ఉండనున్నాయని పేర్కొంటున్నారు. ఉష్ణోగ్రతలు కూడా 41



డిగ్రీల సెల్సియస్ నుంచి 43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇక హైదరాబాద్‌లో కూడా భానుడి ప్రభావం అధికంగానే ఉండనున్నట్లు తెలిపారు. హీట్ ఐలాండ్ ప్రభావంతో హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల మార్కును చేరుకోనున్నట్లు అంచనా వేస్తున్నారు.తీవ్రమైన వేడి కారణంగా స్థానికంగా ఏర్పడే అల్పపీడన ద్రోణుల కారణంగా.. అక్కడక్కడా ఉరుములతో కూడిన వడగళ్ల వానలు కూడా కురిసే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే ఆ వర్షాలు కాస్త ఉపశమనాన్ని కలిగిస్తాయని.. భూమిలో వేడి పెరగడం వల్ల వర్షం పడిన తర్వాత మరింత ఉక్కపోత ఎక్కువయ్యే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు.మరోవైపు.. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉరుములు, మెరుపులతో గాలివాన బీభత్సం సృష్టించింది. కామారెడ్డి, ఆసిఫాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో వర్షాలకు రైతులకు చేతికొచ్చిన తీవ్ర నష్టం వాటిల్లింది. మంగళవారం రోజున ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది.

## తెలంగాణలో హెల్త్ ఏటీఎంలు




**హైదరాబాద్, ఏప్రిల్ 7, పెన్ పవర్:**
తెలంగాణ ప్రజలకు రేవంత్ సర్కార్ శుభవార్త తెలిపింది. ఆరోగ్య సేవలను మెరుగపర్చేందుకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక సదుపాయాలు తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా టెక్నాలజీతో కూడుకున్న హెల్త్ ఏటీఎంలను తీసుకురావాలని యోచిస్తోంది. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టుగా కొన్ని ఆస్పత్రుల్లో తీసుకురాగా.. ఇవి విజయవంతమయ్యాయి. దీంతో మరిన్ని ఆస్పత్రుల్లో వీటిని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. ఔట్ పేషెంట్లు ఎక్కువగా ఉండే హాస్పిటల్స్‌లో వీటిని నెలకొల్పనుంది. హెల్త్ ఏటీఎంలుగా పిలుస్తున్న ర్యాపిడ్ డయాగ్నస్టిక్ టెస్టింగ్ మెషీన్లను త్వరలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులోకి రానున్నాయి.ప్రస్తుతం కింగ్ కోఠి జిల్లా హాస్పిటల్, మలక్ పేట్ ఏరియా ఆస్పత్రుల్లో హెల్త్ ఏటీఎంలను ఏర్పాటు చేశారు. ప్రయోగాత్మకంగా వీటిని ఏర్పాటు చేసి పరీక్షించారు. ఇవి పూర్తిగా విజయవంతం అయ్యాయి. రోగ నిర్ధారణలో ఇవి ఖచ్చితత్వాన్ని చూపిస్తున్నాయి. ఈ హెల్త్ ఏటీఎంలలో పరీక్షలు చేయించుకున్న రోగుల నమూనాలను టీ దయాగ్నోస్టిక్ కేంద్రాలకు పంపారు. ఇక ప్రైవేట్ దయాగ్నోస్టిక్ సెంటర్లలో కూడా పరీక్షలు నిర్వహించారు. హెల్త్ ఏటీఎంలలో వచ్చిన రిజల్ట్స్.. వీటిల్లోనే అలాగే వచ్చాయి. ఫలితాలు సరిపోవడంతో హెల్త్ ఏటీఎంల పనితీరు బాగుందనే అంచనా అధికారులు వచ్చారు. దీంతో మరిన్ని ప్రభుత్వ దవాఖానాల్లో వీటిని ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. ఇప్పటికే వీటిపై ప్రభుత్వానికి ఒక నివేదికను అధికారులు సమర్పించారు. రోగుల రద్దీ ఎక్కువగా ఉంటే హాస్పిటల్స్‌లో వీటిని ఏర్పాటు చేయడం వల్ల ఆరోగ్య సేవలు వేగంగా అందించవచ్చుఈ హెల్త్ ఏటీఎంలు కొన్ని నిమిషాల వ్యవధిలోనే 132 రకాల టెస్టులు ఆటోమేటిక్‌గా చేస్తాయి. డాక్టర్‌తో సంబంధం లేకుండా ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు అన్నీ పూర్తి చేస్తాయి. అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ వైద్య పరికాలతో పనిచేసే ఈ ఏటీఎంలు.. రోగి బాడీని స్కాన్ చేసి బీపీ, రక్తంలో ఆక్సిజన్ స్థాయి. బరువు, ఎత్తు, బాడీ టెంపరేచర్ వంటి వాటిని వేగంగా కొలుస్తాయి. ఇక డెంగ్యూ, మలేరియా. యూరిన్, కొలెస్ట్రాల్, ఈసీజీ, షుగర్, హెచ్ఓడీ వంటి ర్యాపిడ్ టెస్టులు వేగంగా చేస్తాయి. ఇక రోగి డిజిటల్ హెల్త్ రికార్డ్ తయారుచేసి భద్రపరుస్తుంది. ఇక టెస్టులు పూర్తయిన తర్వాత దీని ద్వారానే డాక్టర్‌తో మాట్లాడుకోవచ్చు. ఓ ప్రైవేట్ సంస్థ ఈ యంత్రాలను అభివృద్ధి చేయగా.. రెండు నెలల పాటు పరీక్షించారు. వీటి వల్ల ప్రభుత్వ ఆస్పత్రుల్లో వేగంగా రోగులకు సేవలు అందుతున్నాయి. డాక్టర్ల కోసం వెయిట్ చేసే పని తప్పుతుంది. ఇలా వీటి వల్ల అనేక లాభాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

# ఆగమ్యగోచరంగా ఆర్థిక భవిష్యత్తు


**విజయవాడ, ఏప్రిల్ 7, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కాగ్ వెల్లడించిన గణాంకాలు కేవలం అంకెలు రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తుకు హెచ్చరికలు అని ఆర్థిక వేత్తలు చెబుతున్నారు. ప్రభుత్వం ఆదాయ వ్యయాల మధ్య సమతుల్యత పాటించడంలో విఫలమవడమే కాకుండా, దీర్ఘకాలిక ప్రయోజనాలను పక్కన పెట్టి కేవలం తాత్కాలిక అవసరాల కోసమే ప్రాధాన్యత ఇస్తోందని. తెచ్చిన అప్పుల్లో సింహభాగం అనుత్పాదక వ్యయానికే ఖర్చు చేస్తూ, సంపద సృష్టిని పూర్తిగా గాలికొదిలేయడం రాష్ట్ర ఆర్థిక పునాదులను బలహీనపరుస్తోందని అంటున్నారు. ఏ రాష్ట్రానికైనా ఆర్థిక స్థిరత్వం రావాలంటే తెచ్చిన అప్పులను ఆస్తుల కల్పన కోసం వినియోగించాలి. రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు మెరుగుపడితేనే భవిష్యత్తులో కొత్త ఆదాయ వనరులు పుట్టుకొస్తాయి. కానీ ఏపీ ప్రభుత్వం తెచ్చిన అప్పుల్లో కేవలం 24 శాతం మాత్రమే ఇలాంటి అభివృద్ధి పనులకు వెచ్చిస్తోంది. మిగిలిన 75 శాతం పైగా నిధులు కేవలం పాత అప్పుల వడ్డీలు, జీతాలు, పెన్షన్లు, ఉచిత పథకాలకే సరిపోతున్నాయి. దీనివల్ల రాష్ట్రం అప్పు తెచ్చి పాత అప్పు కట్టే ప్రమాదకరమైన డెట్ ట్రాప్ లో చిక్కుకుంటోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణ లోపించడం వల్ల రెవెన్యూ లోటు గణనీయంగా పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్య బాధ్యత , బడ్జెట్ నిర్వహణ చట్టం నిర్దేశించిన 2.7 శాతం లక్ష్యాన్ని దాటి రెవెన్యూ లోటు 3.75 శాతానికి చేరుకుంది. ప్రభుత్వం తన సొంత అవసరాల కోసం ఆదాయాన్ని సమకూర్చుకోలేక నిరంతరం రుణాల వైపు మొగ్గు చూపుతోంది. గత రెండేళ్లలోనే సుమారు 3.20 లక్షల కోట్ల రూపాయల కొత్త అప్పులు చేయడం ద్వారా రాష్ట్రం గత ఐదేళ్ల అప్పుల రికార్డులను సమం చేసింది. ఇది ఖజానాపై మోయలేని భారాన్ని పెంచుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తన రోజువారీ ఖర్చుల కోసం భారత రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉన్న ఓవర్‌డ్రాఫ్ట్ మరియు వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులపైనే పూర్తిగా ఆధారపడుతోంది.



2024-25 సంవత్సరంలో కేవలం ఎనిమిది రోజులు తప్ప, మిగిలిన అన్ని రోజులు ప్రభుత్వం అడ్వాన్సుల ద్వారానే నిధులను సేకరించింది. ఏడాది కాలంలో సుమారు 1.72 లక్షల కోట్ల రూపాయలను ఈ రూపంలో తీసుకోవడం ఆర్థిక సంక్షోభ తీవ్రతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఇలా తీసుకున్న నిధులకు అదనంగా వందల కోట్ల రూపాయల వడ్డీ చెల్లించాల్సి రావడం వల్ల రాష్ట్రం అప్పుల చక్రబంధంలో చిక్కుకుంటోంది.సంపద సృష్టి విషయంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం రాబోయే తరాలపై మోయలేని భారాన్ని మోపుతోందని అంటున్నారు. సొంత పన్ను ఆదాయం పెంచుకునే దిశగా పారిశ్రామికీకరణ , వాణిజ్య అభివృద్ధిపై దృష్టి సారించకుండా, కేవలం అప్పుల మీద అప్పులు చేసుకుంటూ పోవడం ఆత్మాహుతి సదృశమే అవుతుంది. ద్రవ్యలోటు కేంద్రం విధించిన 4 శాతం పరిమితిని దాటి 5.1 శాతానికి చేరడం అంటే, రాష్ట్రం తన ఆర్థిక స్వయంప్రతిపత్తిని కోల్పోవడానికి సిద్ధపడటమేనని చెబుతున్నారు. ప్రభుత్వం కేవలం సంక్షేమ మంత్రాన్నే నమ్ముకోకుండా, సంపద సృష్టించే మార్గాల వైపు అడుగులు వేయాలి. ఆదాయం లేని ఖర్చు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుప్పకూలుస్తుందని.. అనుత్పాదక వ్యయాన్ని కఠినంగా తగ్గించుకుని, పెట్టుబడి వ్యయాన్ని పెంచినప్పుడే రాష్ట్రం గడ్డు పరిస్థితుల నుంచి గట్టెక్కుతుందని ఆర్థిక నిపుణులు అంటున్నారు.

# రాయలసీమలో ఫ్యాన్ కు ఉక్కపోత

**కర్నూలు, ఏప్రిల్ 7, పెన్ పవర్:** వైసీపీ అధికారంలో లేదు. అందరూ కలసి కట్టుగా పార్టీని బలోపేతం చేయాల్సిన సమయం. అయితే రాయలసీమ నేతలు మాత్రం ఒకరినొకరు తిట్టుకుంటూ పార్టీ పరువును నడి బజారున పడేస్తున్నారు. పార్టీ హైకమాండ్ కూడా పెద్దగా పట్టించుకోకపోవడంతో మరింత సీమ వైసీపీ నేతలు రెచ్చిపోతున్నారు. రాయలసీమ వైసీపీలో నేతల మధ్య అంతర్గత విభేదాలు రచ్చకెక్కుతున్నాయి. ముఖ్యంగా కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో గ్రూపు రాజకీయాలు, టికెట్ల పంచాయితీలు పార్టీని ఇబ్బందుల్లోకి నెడుతున్నాయి. పార్టీ అధినేత వైఎస్ జగన్ మాత్రం సీమ నేతల చిందులను చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.ఎమ్మిగనూరులో చెన్నకేశవరెడ్డి, బుట్టా రేణుక వర్గాల మధ్య విభేదాలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి. ఇరు వర్గాలు వేర్వేరుగా పార్టీ కార్యక్రమాలను నిర్వహిం చుకుంటున్నాయి. ఎమ్మిగనూరులో సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి కుటుంబానికి, మాజీ ఎంపీ బుట్టా రేణుక వర్గానికి మధ్య తీవ్ర ఘర్షణ నడుస్తోంది. కేడర్ రెండు వర్గాలుగా చీలిపోయింది. సింగనమలలో వర్గపోరు, కదిరిలో నేతల ఘర్షణలు తరచుగా రోడ్డెక్కుతున్నాయి. సింగనమల నియోజకవర్గంలో వైసీపీ నేతల అంతర్గత పోరుబహిరంగంగా బయటపడుతోంది. కదిరి నియోజకవర్గంలో వైసీపీ నేతలు చెప్పులతో కొట్టుకునే స్థాయికి విభేదాలు తీవ్రమయ్యాయి.ఇక అనంతపురం జిల్లాలోని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదర్తి ప్రకాశ్ రెడ్డి, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రా



మిరెడ్డిల మధ్య విభేదాలు తారా స్థాయికి చేరుకున్నాయి. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన వాళ్లను వెంటేసుకుని తిరుగుతున్నారంటూ తోపుదర్తి ప్రకాశ్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఒకసారి పార్టీ మారిన వారిని పార్టీలోకి తీసుకుంటే చెప్పుతో కొడతానంటూ కేతిరెడ్డి మండిపడ్డారు. ఇలా నేతల మధ్య ర్గ విభేదాలు రాబోయే కాలంలో పార్టీ బలాన్ని తగ్గిస్తాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నేతల మధ్య సమన్వయం లేకపోవడం, ఆధిపత్య పోరు స్థానిక సంస్థల ఎన్నికలు, ఇతర రాజకీయ కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశముందన్న ఆందోళన వ్యక్తమవుతుంది.

# ఏపీ మీదుగా మూడు హైస్పీడ్ రైలు కారిడార్లు




**కర్నూలు ఏప్రిల్ 7, పెన్ పవర్:** ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏపీ మీదుగా మూడు హైస్పీడ్ రైల్వే కారిడార్లను ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా బెంగళూరు చెన్నై హైస్పీడ్ రైలు కారిడార్ తిరుపతి, నాయుడుపేట మీదుగా వెళ్లేందుకు కేంద్రం ఓకే చెప్పింది. ఈ కనెక్టవిటీతో అమరావతికి రెండో హైస్పీడ్ కారిడార్ లింక్ కానుంది. సీఎం చంద్రబాబు రిక్వెస్ట్ మేరకు కేంద్రం ఈ ఎలైన్‌మెంట్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రెండు హైస్పీడ్ రైల్ కారిడార్లకు కనెక్ట్ కానుంది. వాస్తవానికి ఏపీ మీదుగా మూడు కారిడార్లు వెళుతుండగా.. రెండు కారిడార్లు అమరావతితో లింక్ కాబోతున్నాయి. హైదరాబాద్-చెన్నై కారిడార్‌ను ఇప్పటికే అమరావతితో కనెక్ట్ చేయాలని కేంద్రం నిర్ణయించగా.. తాజాగా మైసూరు-చెన్నై కారిడార్ విషయంలోనూ కీలక నిర్ణయం తీసుకున్నారు. తాజాగా బెంగళూరు-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్‌ను చిత్తూరు నుంచి తిరుపతి మీదుగా నాయుడుపేటకు లింకు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు వినతితో ఈ ప్రతిపాదనకు కేంద్రం ఓకే చెప్పినట్లు తెలుస్తోంది.ఇప్పటికే హైదరాబాద్ టు చెన్నై కారిడార్ అమరావతి మీదుగా గుంటూరు, చీరాల, ఒంగోలు, నెల్లూరు, నాయుడుపేట, శ్రీసిటీ మీదుగా చెన్నైకి ఏర్పాటు కానుంది. తాజా ప్రతిపాదనల ప్రకారం నాయుడుపేట, తిరుపతి, చిత్తూరు, బంగారుపాళ్యం, బెంగళూరు, మాండ్య మీదుగా మైసూరుకు రెండో కారిడార్ అందుబాటులోకి వస్తుందని చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రతో పాటుగా తమిళనాడు, కర్ణాటకలకు ఉపయోగపడేలా హైస్పీడ్ కారిడార్లను కేంద్రం ప్లాన్ చేసింది. వీటిలో హైదరాబాద్ టు చెన్నై, హైదరాబాద్ టు బెంగళూరు, బెంగళూరు-చెన్నై కారిడార్లు ఉన్నాయి. అయితే ఈ కారిడార్లలో తిరుపతిని చేర్చలేదు.బెంగళూరు-చెన్నై కారిడార్‌ను చిత్తూరు, తిరుపతి మీదుగా నాయుడుపేటకు కనెక్ట్ చేయలని చంద్రబాబు నాయుడు కేంద్రానికి ప్రతిపాదించారు. హైదరాబాద్-చెన్నై కారిడార్ ఎలైన్‌మెంట్‌లో ఇప్పటికే అమరావతిని కనెక్ట్ చేయగా.. తాజా ప్రతిపాదనలతో అమరావతికి, చెన్నై, బెంగళూరుతోపాటు మైసూరుతోనూ హైస్పీడ్ రైలు కనెక్టివిటీ ఏర్పడుతుంది. దీనికి సంబంధించి, వచ్చే ఏడాది నాటికి డీపీఆర్ రూపొందించాలని భావిస్తున్నారు. హైదరాబాద్-చెన్నై ఎలైన్‌మెంట్‌ను రైల్వేశాఖ ఏపీలో అమరావతి మీదుగా ప్రతిపాదించింది. హైదరాబాద్-బెంగళూరు మార్గం రాయలసీమ ప్రాంతం మీదుగా వెళు తోంది. మరో హైస్పీడ్ కారిడార్ బెంగళూరు-చెన్నై మధ్య ప్లాన్ చేసింది. అయితే ఈ అంశాలపై క్లారిటీ రావాల్సి ఉంది.హైదరాబాద్-బెంగళూరు కారిడార్ ఏపీలోని కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల మీదుగా వెళుతుంది. చెన్నై-బెంగళూరు మధ్య కారిడార్ ఏపీలోని చిత్తూరు జిల్లా మీదుగా వెళ్లేలా గతంలో ప్లాన్ చేశారు. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం రిక్వెస్ట్‌తో తిరుపతి, నాయుడపేటను కూడా ఈ అలైన్మట?ం చేర్చారు. హైదరాబాద్-అమరావతి-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల మీదుగా వెళుతుంది.

# గెజిట్ నోటిఫికేషన్ రిలీజ్

**విజయవాడ, ఏప్రిల్ 7, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించింది. రాష్ట్రపతి ఆమోదం నేపథ్యంలో కేంద్ర న్యాయ శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సబ్ సెక్షన్ -2లో రాజధానిగా అమరావతిని పేర్కొంటూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2024 జూన్ 2 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని తెలిపింది.ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించింది. పార్లమెంట్ ఆమోదం అనంతరం అమరావతి బిల్లు రాష్ట్రపతి భవన్‌కు చేరుకుంది. ఈ బిల్లును పరిశీలించిన అనంతరం.. న్యాయ నిపుణులతో సంప్రదింపుల తర్వాత రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. రాష్ట్రపతి ఆమోదం అనంతరం కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సబ్ సెక్షన్ 2లో రాజధానిగా అమరావతిని పేర్కొంటూ కేంద్ర న్యాయ శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ప్రకారం జూన్ 2, 2024 నుంచి ఏపీ రాజధానిగా అమరావతిని పేర్కొన్నారు.ఏపీ పునర్విభజన చట్ట సవరణ 2026 బిల్లును కేంద్రం ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టగా.. ఉభయసభలు ఆమోదం తెలిపాయి. సుమారు ఐదు గంటలు లోక్‌సభ, రాజ్యసభల్లో అమరావతి బిల్లుపై చర్చ జరిగింది. అనంతరం ఎలాంటి సవరణలు ప్రతిపాదించకుండానే అమరావతికి బిల్లుకు లోక్ సభ, రాజ్యసభలు ఆమోదం తెలిపాయి. దీంతో లోక్‌సభ సచివాలయం అమరావతి బిల్లును రాష్ట్రపతి వద్దకు పంపించగా.. రాష్ట్రపతి సోమవారం రోజున అమరావతి బిల్లుకు ఆమోద ముద్ర వేశారు. దీంతో అమరావతి బిల్లు చట్టరూపం దాల్చింది.

# రాజమండ్రిలో భారీ ఈవెంట్

**రాజమండ్రి, ఏప్రిల్ 7, పెన్ పవర్:** ఆంధ్రుల సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం ప్రపంచ స్థాయి భారీ ఈవెంట్ కు వెల్కమ్ చెబుతోంది. ఈ బోట్ రేసింగ్ లాంచ్ ఈవెంట్ రాజమండ్రి లో జరుగుతుంది. మే నెలలో మూడు రోజుల పాటు గోదావరి లో ఈ బోట్ రేసింగ్ జరగబోతోంది. డ్రాగన్ బోట్ లీగ్ పేరుతో జరిగే బోట్ రేసింగ్ ఈవెంట్ ఇండియా లో జరగడం ఇదే తొలిసారి. ఏకంగా 25 దేశాల నుండి 1200మందికి పైగా క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.డ్రాగన్ బోట్ రేసింగ్ అనేది చైనా ప్రాచీన పడవ పోటీల క్రీడ. లయ బద్ధంగా మూగే డప్పు శబ్దాల కనుగుణంగా వేగంగా వెళ్లే పడవ పోటీలు ఇవి. మనదేశం లోనూ కేరళ, ఆత్రేయపురం ప్రాంతాల్లో ఇలాంటి పోటీలే జరుగుతూ ఉన్నా ఇంత భారీ స్థాయిలో మనదేశం లో జరగడం మాత్రం ఇదే తొలిసారి.రాజమండ్రిని సాంస్కృతికపరంగా ఇప్పటికే ఆంధ్రులు రాజధానిగా భావిస్తారు. దానిని టూరిజం ఈవెంట్ల పరంగా కూడా పూర్తిస్థాయిలో డెవలప్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ లో చాలా ఈవెంట్లు ప్లాన్ చేస్తున్నారు. వచ్చే ఏడాది జరిగే పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని వేగంగా అభివృద్ధి పనులు కూడా చేస్తున్నారు. వాటికి డ్రాగన్ బోట్ రేసింగ్ లాంటి ఈవెంట్లు మరింత సహాయం చేస్తాయని నిర్వాహకులు చెప్తున్నారు.డ్రాగన్ బోట్ రేసింగ్ 2026 " లోగో, షెడ్యూల్, డ్రెస్ కోడ్ రాజమండ్రి మీూ ఆదిరెడ్డి శ్రీనివాస్ సమక్షంలో రిలీజ్ చెయ్యబోతున్నారుఈ ఇంటర్నేషనల్ డ్రాగన్ బోట్ రేసింగ్ -2026) లో 25 దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనబోతుండగా ఇప్పటికే 12కు పైగా దేశాలు కన్ఫర్మ్ అయ్యాయి. మెన్, విమెన్, మిక్సడ్ కేటగిరీల్లో ఈ పోటీలు జరుగుతాయి. ప్రస్తుతం ఉన్న సమాచారం మేరకు మే 30 నుండి మూడు రోజులపాటు పోటీలు జరుగుతాయని తెలుస్తోంది. పూర్తి వివరాలు మంగళవారం ఉదయం తెలియజేస్తామని నిర్వాహకులు చెబుతున్నారు.

# లోకం మాధవి తీరు అంతంతే

**విజయనగరం, ఏప్రిల్ 7, పెన్ పవర్:** నెలిమర్ల జనసేన ఎమ్మెల్యే లోకం మాధవి పై టీడీపీ నేతలు గుర్రుగా ఉన్నారు. గత ఎన్నికల్లో పొత్తులో భాగంగా నెలిమర్ల స్థానాన్ని టీడీపీ దక్కించుకుంది. లోకం మాధవి జనసేనలో నే కాదు.. ఏపీలోని మహిళ ఎమ్మెల్యేల్లో అత్యంత ధనవంతుల్లో ఒకరు. ఆమె ఆస్తులు వందల కోట్లు ఉంటాయి. గత ఎన్నికల్లో జనసేన నుంచి పోటీ చేసిన లోకం మాధవి గెలుపొందారు. అయితే జనసేన ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత స్థానిక టీడీపీ నాయకత్వంతో ఆమెకు కుదరడం లేదు. అనేక విషయాల్లో లోకం మాధవికి, టీడీపీ స్థానిక నేతలకు మధ్య పొసగడం లేదు.లోకం మాధవి తమను పట్టించుకోవడం లేదని టీడీపీ నేతలు ఇప్పటికే పలు సార్లు తమ నాయకత్వానికి ఫిర్యాదు చేశారు. కాంట్రాక్టు పనులు, నామినేటెడ్ పోస్టుల విషయంలో టీడీపీ నేతలను పట్టించుకోవడం లేదన్నది వారి ప్రధాన ఆరోపణ. అలాగే సంక్షేమ పథకాలు, పనుల ప్రారంభోత్సవాల్లోనూ తమకు ఆహ్వానం ఇవ్వడం లేదని వారు చెబుతున్నారు. తమకు ప్రాధాన్యం ఇవ్వకుండా లోకం మాధవి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, తాము గత ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద నిలబడి గెలిపించిన సంగతిని మర్చిపోతే ఎలా అని డేపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.ఎమ్మెల్యే భర్త వ్యవహార శైలి కూడా తమకు ఇబ్బందికరంగా మారిందని లోకం మాధవి చెప్పారు. లోకం మాధవి మాత్రం తనకు టీడీపీ నేతలు సహకరించడం లేదని, తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో వారు పెత్తనం చేసేందుకు ప్రయత్నిస్తునారని, అధికారులతో మాట్లాడుకుంటూ తనకు సమాచారం ఇవ్వకుండా పనులు చక్కబెట్టుకుంటున్నారని లోకం మాధవి ఆరోపి?తున్నారు. లోకం మాధవి హాజరయ్యే సమావేశాలకు నెలిమర్ల టీడీపీ నేతలు హాజరు కావడం లేదు. దీంతో నెలిమర్ల కూటమి పర్ష?టీల మధ్య విభేదాలు మరింత ముదిరినట్లయింది. ఇరు పార్టీల నాయకత్వం దీనిపై జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

# స్కూల్స్ దగ్గరకు స్వచ్ఛ రథాలు

**విశాఖపట్టణం, ఏప్రిల్ 7, పెన్ పవర్:** గ్రామాల్లో పరిశుభ్రతే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వచ్ఛ రథాలను ఏర్పాటు చేస్తోంది. వీటి ద్వారా పనికిరాని వస్తువులను సేకరిస్తూ.. వాటికి బదులుగా నగదు, నిత్యావసర వస్తువులు అందిస్తున్నారు. ఈ క్రమంలోనే అధికారులు మరో నిర్ణయం తీసుకున్నారు. ఈ స్వచ్ఛ రథాలను ఇళ్ల వద్దకే కాకుండా పాఠశాలల వద్దకు కూడా పంపిస్తున్నారు. విద్యార్థుల నుంచి పనికిరాని వస్తువులను సేకరించి.. అందుకు బదులుగా వారికి అవసరమైన అట్టలు, పుస్తకాలు, పెన్నులు అందిస్తున్నారు. అనకాపల్లి జిల్లాలో ప్రయోగాత్మకంగా ఈ విధానం అమలు చేస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్ర వాతావరణం నెలకొల్పే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వచ్ఛ రథాలను తీసుకువచ్చింది. ఈ స్వచ్ఛ రథాలు ప్రతి వారం గ్రామాల్లోకి వెళ్తూ.. ఇంటింటి నుంచి చెత్త, పనికిరాని వస్తువులను సేకరిస్తూ ఉంటాయి. అందుకు బదులుగా ఉచితంగా నిత్యావసర సరుకులు అందిస్తుంటారు. ఈ స్వచ్ఛ రథం కాన్సెప్ట్‌ను కొన్నిచోట్ల ప్రయోగాత్మకంగా పరిశీలించగా.. మెరుగైన ఫలితాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడు చాలా చోట్ల స్వచ్ఛ రథాలను ఏర్పాటు చేస్తున్నారు. తాజాగా పాఠశాలల వద్దకు కూడా స్వచ్ఛ రథాలను తీసుకువస్తున్నారు.అనకాపల్లి జిల్లాలో ఇప్పటికే ఈ ప్రక్రియ ప్రారంభమైంది. వారంలో ప్రతి గురువారం పాఠశాలలను సందర్శిస్తున్న స్వచ్ఛ రథాల సిబ్బంది.. విద్యార్థులు తెచ్చిన పనికిరాని వస్తువులను సేకరించి, వాటి విలువను లెక్క గట్టి.. అందుకు బదులుగా పెన్నులు, పుస్తకాలు, అట్టలు అందిస్తున్నారు. ఇళ్లలోని పనికి రాని వస్తువులను తీసుకుంటున్న స్వచ్ఛ రథం సిబ్బంది.. వాటికి బదులుగా గ్రామస్థులకు నిత్యావసర సరుకులు అందిస్తున్నారు. అలాగే ఇప్పుడు గురువారం రోజున పాఠశాలల వద్దకు వెళ్లి.. స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థుల వద్ద నుంచి ప్లాస్టిక్ వస్తువులు, లోహపు వస్తువులను స్వీకరించి.. మార్కెట్ ధరకు అనుగుణంగా నగదు లేదా అవసరమైన సరుకులు అందిస్తున్నారు. అలాగే విద్యార్థులకు అవసరమైన అట్టలు, పెన్నులు, పుస్తకాలు అందిస్తున్నారు.మరోవైపు స్వచ్ఛ రథం సిబ్బంది కేజీ ఇనుముకు రూ.20, పాత పేపర్లకు రూ.15, పుస్తకాలు, అట్టపెట్టెలకు రూ.10, కేజీ ప్లాస్టిక్ సీసాలు రూ.20, అల్యూమినియం వస్తువులు అయితే రూ.120 చొప్పున చెల్లిస్తున్నారు. వీటికి బదులుగా కొబ్బరి నూనె, సబ్బులు, ఉల్లిపాయలు, గోధుమ పిండి, కందిపప్పు వంటి నిత్యావసర సరకులు అందిస్తున్నారు. సరకులు అవసరం లేని వారికి నగదు అందిస్తున్నారు.మరో వైపు పాఠశాలల్లో ఎక్కువగా పొడి చెత్త ఉత్పన్నం అవుతోంది. దీని వలన పర్యావరణానికి ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో స్కూళ్ల వద్దకు కూడా స్వచ్ఛ రథాలను తీసుకువస్తున్నారు. అనకాపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగానూ ఈ విధానాన్ని అమలు చేసే ఆలోచనలో అధికారులు ఉన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secunderabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

## మీడియాకు ట్రంప్ తీవ్ర హెచ్చరిక..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా సంస్థలపై, జర్నలిస్టులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్‌లో అమెరికా చేపట్టిన అత్యంత కీలకమైన రెస్క్యూ ఆపరేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని లీక్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, సోర్స్‌ను వెల్లడించని రిపోర్టర్లను జైలుకు పంపుతామని హెచ్చరించారు. ఇరాన్‌లో చేపట్టిన ఈ హై-రిస్క్ ఆపరేషన్‌లో ఒక అమెరికా సైనికుడిని రక్షించగా, మరొకరు ఇంకా గల్లంతయ్యారని మీడియాలో వార్తలు వచ్చాయి. ఈ లీక్ వల్ల ఇరాన్ అధికారులు అప్రమత్తమయ్యారని, దీంతో గల్లంతైన సైనికుడితో పాటు అతడిని వెతకడానికి వెళ్లిన వందలాది మంది ప్రాణాలకు ముప్పు వాటిల్లిందని ట్రంప్ ఆరోపించారు. "ఈ లీక్ కారణంగా ఇరాన్ దేశం మొత్తానికీ విషయం తెలిసిపోయింది" అని ఆయన అన్నారు. ఈ సమాచారాన్ని లీక్ చేసిన వ్యక్తిని 'అనారోగ్య వ్యక్తి'గా అభివర్ణించిన ట్రంప్.. ఆ వార్త రాసిన జర్నలిస్ట్ సోర్స్ పేరు చెప్పకపోతే జైలుకు వెళ్లాల్సిందేనని స్పష్టం చేశారు. "ఆధారాన్ని అప్పగించండి లేదా జైలుకు వెళ్లండి" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ లీక్‌పై వైట్‌హౌస్ ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించిందని తెలిసింది.

## చమురు ఉత్పత్తి కోటా పెంచేందుకు ఒపెక్ ఆమోదం

చమురు ఉత్పత్తి కోటానే మరోసారి పెంచేందుకు పెట్రోలియం ఎగుమతి దేశాల కూటమి (ఒపెక్) అంగీకరించింది. మేనెల కోసం చమురు ఉత్పత్తి కోటాను రోజుకు 2,06,000 బ్యారెళ్ల మేర పెంచేందుకు అనుమతించింది. మే కోటాను పెంచేందుకు అంగీకరిస్తూ సౌదీ అరేబియా, రష్యా, ఇరాక్, యుఎఇ, కువైట్, కజికి స్తాన్, అల్జేరియా, ఒమన్ వంటి ఎనిమిది దేశాలతో కూడిన ఒపెక్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. "ఈ దేశాలు మార్కెట్ పరిస్థితులను నిశితంగా పరిశీలించడం, అంచనా వేయడం కొనసాగిస్తాయి. అలాగే మార్కెట్ స్థిరత్వానికి మద్దతు ఇచ్చే తమ నిరంతర ప్రయత్నాలను చేపడతాయి" అని వెల్లడించింది. చమురు కేంద్రాల దాడులపై ఒపెక్ ఆందోళన వ్యక్తం చేసింది. దాడుల్లో ధ్వంసమైన చమురు కేంద్రాలను పూర్తి సామర్థ్యంతో పునరుద్ధరించడం ఖర్చుతో కూడుకున్నదని, దీర్ఘకాలం పడుతుందని, ఇది పంపిణీపై తీవ్రం ప్రభావం చూపుతోందని తెలిపింది. అయితే హార్ముజ్ జలసంధి నుండి రవాణా అయ్యే చమురుతో పోలిస్తే ఈ కోటా పెంపు కేవలం రెండు శాతమే ఉండనుందని ఒపెక్ తెలిపింది. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో చమురు ధరలు బ్యారెల్‌కు 120 డాలర్లకు చేరుకుని, నాలుగేళ్ల గరిష్టానికి ఎగబాకాయి. దీంతో రవాణా ఇంధనాల ధరలు పెరిగాయి.


## ఇజ్రాయిల్ వైమానిక దాడిలో నలుగురు పాలస్తీనియన్ల మృతి

ఉత్తర గాజా స్ట్రిప్‌లో ఆదివారం ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడిలో నలుగురు పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. గాజా నగరంలోని దర్రజ్ శివారులో జాఫా స్ట్రీట్ వద్ద ఉన్న ప్రజలను లక్ష్యంగా చేసుకొని ఈ దాడి జరిగిందని స్థానిక ఆరోగ్య అధికారులు తెలిపారు. అయితే తాము హమాస్‌కు చెందిన సభ్యులనే హతమార్చామని ఇజ్రాయిల్ సైన్యం చెప్పింది. కాల్పుల విరమణ మొదలైనప్పటి నుంచి ఇజ్రాయిల్ దానిని ఉల్లంఘిస్తూ సుమారు 700 మందిని బలితీసుకుంది. కాగా తమ ముందు ఉంచిన నిరాయుధీకరణ ప్రతిపాదనపై స్పందన తెలియజేసేందుకు హమాస్ బృందం గత వారం ఈజిప్ట్, టర్కీ, ఖతార్ మధ్యవర్తులతో చర్చలు జరిపింది. గాజా నుంచి పూర్తిగా వైదొలుగుతానని ఇజ్రాయిల్ హామీ ఇచ్చే వరకూ ఆయుధాలను విడనాడే విషయంపై చర్చించబోమని మధ్యవర్తులకు హమాస్ తేల్చి చెప్పింది.

## నైజీరియాలో రెండు చర్చిలపై దాడులు

ఆదివారం ఈస్టర్ నాడు నైజీరియాలోని రెండు చర్చిలపై దుండగులు దాడులు జరపగా ఏడుగురు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి అవోన్ జిల్లా కౌన్సిలర్ మార్క్ బావా తెలిపిన వివరాల ప్రకారం.. మొదట నైజీరియాలో ప్రసిద్ధి చెందిన ఎసిడబ్ల్యు చర్చి, సెయింట్ అగస్టిన్స్ కాథలిక్ చర్చిలను గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి చుట్టుముట్టారు. చర్చికి వచ్చిన వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల వల్ల ఏడుగురు మృతి చెందారు. గ్రామీణ ప్రాంతాల్లో టెలికమ్యూనికేషన్ల మౌలిక సదుపాయాలు సరిగ్గా లేకపోవడం వల్ల భద్రతా దళాలకు త్వరగా ఈ ఘటనకు సంబంధించిన సమాచారం అందలేదు. దీంతో దుండగులు రెచ్చిపోయారు. ఈ ఘటనపై నైజీరియా కాథలిక్ బిషప్స్ కాన్ఫరెన్స్ (సిబిసిఎన్) విచారం వ్యక్తం చేసింది. కాగా, ఈ ఘటనపై సిబిసిఎన్ అధ్యక్షుడు మాథ్యూ మ్యాన్-ఓసోన్డాగోసో విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన జరగడానికి పేలవమైన పాలన కారణమని ఆయన తీవ్రంగా ఆరోపించారు. స్వార్థం, బంధుప్రీతి, మతతత్వం, దేశ ఉమ్మడి శ్రేయస్సుపట్ల నిజమైన నిబద్ధత లేకపోడమే ఈ పరిస్థితి కారణమని ఆయన విమర్శించారు. నైజీరియాలోని మధ్య, వాయువ్య ప్రాంతాలలో నిరంతరం మతపరమైన దాడులు జరుగుతూనే ఉంటాయి. సాహెల్ ప్రావిన్స్‌లోని ఇస్లామిక్ స్టేట్‌తో సంబంధం ఉన్న గ్రూపుల చర్యల వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.

## మధ్యప్రాచ్య శాంతి కోసం కలిసి పనిచేద్దాం



మధ్యప్రాచ్య శాంతి కోసం రష్యా, చైనాలు ప్రతినబూనాయి. హార్ముజ్ జలసంధి మూసివేత అనంతం ప్రాంతీయ స్థిరత్వానికి, ఇంధన సరఫరా గొలుసుకు ప్రమాదం కలిగించే పరిస్థితిని ఖండించడానికి, ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఒత్తిడి తేవడానికి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో తమ పదవులను ఉపయోగించుకోవాలని రష్యా- చైనాలకు చెందిన ఇద్దరు దౌత్యవేత్తలు అంగీకరించారు. వ్యూహాత్మక అంశాలపై రష్యాతో నిరంతర సంప్రదింపులు కొనసాగించడానికి తమ దేశం సిద్ధంగా ఉందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యి తెలిపారు. రష్యా- చైనాలు చేసే ఉమ్మడి ప్రయత్నాల ద్వారా ప్రాంతీయ శాంతిని నెలకొల్పడం, స్థిరత్వాన్ని పరిరక్షించడమే తమ ప్రధాన లక్ష్యాలని వాంగ్‌యి అన్నారు. మధ్యప్రాచ్యంలో నెలకొన్న సంఘర్షణ విస్తరణను నివారించడానికి, ఈ ప్రాంతంలోని దేశాల సమగ్రతను కాపాడటానికి రెండు ప్రధాన శక్తులు కలిసి రావడం.. వాటి ప్రభావం చాలా కీలకం. ఈ నేపథ్యంలో రష్యా- చైనాలు ప్రాంతీయ శాంతికి, ఉద్రిక్తతలు తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాయి.

## శాంతి మార్గాన్ని ఎంచుకోండి

యుద్ధాలను ప్రారంభించే సత్తా ఉన్న వారు శాంతి మార్గాన్ని ఎంచుకోవాలని పోప్ లియో సూచించారు. ఈస్టర్ పర్వదినం సందర్భంగా ఆయన సందేశాన్ని వినేందుకు వేలాది మంది ఆదివారం సెయింట్ పీటర్స్ స్క్వేర్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా వాటికన్ బసిలికా సెంట్రల్ బాల్కనీలో నిలబడి ఆయన తన సందేశాన్ని అందించారు. 'ఆధిపత్యం, అధికారం కావాలన్న కోరికను ఈ పండుగ రోజు అందరూ వీడాలి. యుద్ధాలతో నాశనమవుతున్న ప్రపంచానికి శాంతిని ప్రసాదించాలని ప్రభువును వేడుకుందాం' అని అన్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ జరుపుతున్న యుద్ధాన్ని పోప్ లియో మొదటి నుంచి వ్యతిరేకిస్తూ వస్తున్నారు. ప్రపంచ ఘర్షణలను ఖండించేందుకు, ఉద్రిక్తతలను నివారించాలని కోరేందుకు ఆయన ఇటీవలి కాలంలో తన ప్రసంగాలను ఉపయోగించుకుంటున్నారు. 'మనం హింసకు అలవాటు పడుతున్నాము. దానికి లొంగిపోతున్నాము. వేలాది మంది ప్రజల మరణాల విషయంలో ఉదాశీనంగా ఉంటున్నాము' అని పోప్ లియో ఆవేదన వ్యక్తం చేశారు. ఆయుధాలు కలిగిన వారు వాటిని విడనాడాలని, యుద్ధాలను ప్రారంభించే శక్తి ఉన్న వారు శాంతిని ఎంచుకోవాలని ఉద్బోధించారు. అయితే ఆయన తన ప్రసంగంలో ఏ దేశం పేరునూ, ఏ సంఘర్షణనూ ప్రస్తావించలేదు. గత సంవత్సరం ఈస్టర్ పర్వదినం రోజున, తన మరణానికి కొన్ని గంటల ముందు చివరి ప్రసంగం చేసిన పోప్ ఫ్రాన్సిస్‌కు ఆయన నివాళులు అర్పించారు. ఈస్టర్ పండుగ ప్రాధాన్యతను వివరిస్తూ ఎన్నో బాధలు అనుభవించిన సమయంలోనూ ఏసు పూర్తి అహింసావాదిగానే కొనసాగారని పోప్ లియో గుర్తు చేశారు.

# నేను తప్పుకోవాలని ఇంకెవరైనా అప్లికేషన్ దాఖలు చేస్తారా?



న్యూఢిల్లీ : 'నేను ఈ కేసు విచారణ నుంచి తప్పుకోవాలని (రెక్యూసల్) ఇంకెవరైనా అప్లికేషన్ ఫైల్ చేయాలనుకుంటే చేయండి. వీటన్నింటిపై ఒకేసారి నిర్ణయం తీసుకుంటా' అని ఢిల్లీ లిక్కర్ కేసు విచారణ చేపడుతోన్న ఢిల్లీ హైకోర్టు జస్టిస్ స్వర్ణకాంత శర్మ వ్యాఖ్యానించారు.

ఈ రెక్యూసల్ పిటిషన్లపై తన సమాధానం చెప్పాలని సిబిఐకి నోటీసులు జారీ చేస్తూ? తదుపరి విచారణను ఏప్రిల్ 13కు వాయిదా వేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కేజ్రీవాల్, కవిత, సిసోడియాతో పాటు మొత్తం 23 మందికి ట్రయల్ కోర్టు ఫిబ్రవరి 27న క్లీన్ చిట్ ఇచ్చింది. అలాగే ఈ కేసులో సిబిఐ దర్యాప్తు తీరును తప్పుబడుతూ? ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ (ఐఒ)పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఆ సంస్థను ఆదేశించింది. ఈ తీర్పున సవాల్ చేస్తూ సిబిఐ ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసింది. దీంతో మార్చి 9న ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ స్వర్ణకాంత శర్మ, 23 మంది ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు. అయితే ఈ కేసు విచారణ నిష్పక్షపాతంగా, తటస్థంగా జరగలేదని ఆరోపిస్తూ, ఈ కేసు విచారణను వేరే ధర్మాసనానికి బదిలీ చేయాలని కేజ్రీవాల్, సిసోడియా హైకోర్టు సిజెకు లేఖలు రాశారు. దీనిపై స్పందించిన హైకోర్టు సిజె జస్టిస్ డికె ఉపాధ్యాయ, కేసు విచారణ బదిలీ అభ్యర్థనను తిరస్కరించారు. రోస్టర్ ప్రకారం కేసు విచారణ జరుగుతుందని, విచారణ నుంచి తప్పుకోవాలా? వద్దా? అనే అంశంపై న్యాయమూర్తి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో కేసు విచారణను మరో ధర్మాసనానికి బదిలీ చేయాలని కేజ్రీవాల్, సిసోడియా, మరికొంత మంది సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సిబిఐ దాఖలు చేసిన పిటిషన్ మరోసారి సోమవారం జస్టిస్ స్వర్ణకాంత శర్మ ముందు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా సిబిఐ తరపున తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. కోర్టు నాటకాలకు వేదిక కాదన్నారు. కేజ్రీవాల్ సహ మరికొంత మంది దాఖలు చేసిన రెక్యూసల్ పిటిషన్‌పై తీవ్ర అభ్యంతరం తెలిపారు.

## ట్రంప్ పోస్ట్‌పై ఆందోళన వ్యక్తం చేసిన యుఎన్ చీఫ్



ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులకు దిగుతామంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పోస్ట్‌పై ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, బ్రిడ్జీలు సహా ఇతర మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తామన్న ట్రంప్ బెదిరింపులకు దిగిన సంగతి తెలిసిందే. ట్రంప్ సోషల్‌మీడియా పోస్ట్ తమను ఆందోళనకు గురిచేసిందని సోమవారం మీడియా అడిగిన ప్రశ్నకు ఆంటోనియా గుటెరస్ ప్రతినిధి స్టెఫాన్ డుజారిక్ తెలిపారు. అంతర్జాతీయ చట్టానికి సంబంధించిన అంశాలపై గుటెరస్ స్పష్టంగా ఉన్నారని, ఈ ఘర్షణల నిర్వహణకు తమ బాధ్యతలను పాటించాలని అన్ని పక్షాలన కోరుతున్నారని అన్నారు. దేశ మౌలిక సదుపాయాల లక్ష్యంగా దాడులు చేపట్టడం అంతర్జాతీయ మానవతా చట్టాన్ని ఉల్లంఘించడమేనని గుటెరస్ గుర్తుచేశారని అన్నారు. అంతర్జాతీయ వివాదాల శాంతియుత పరిష్కారానికి ఆచరణీయమైన ప్రత్యామ్నాయం లేనందున యుద్ధాన్ని ఆపడానికి ఇదే సరైన సమయమని ఆయన పునరుద్ఘాటించారని అన్నారు. ఇటువంటి దాడులను యుద్ధ నేరాలుగా పరిగణించబడతాయా అన్న మీడియా ప్రశ్నకు ఆయన సమాధానాన్ని దాటవేశారు. అవి అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘన అవుతుందని, ఒక విషయం నేరమా కాదా అనేది న్యాయస్థానం నిర్ణయించాల్సి వుంటుందని అన్నారు. పౌర మౌలిక సదుపాయాలపై దాడులు అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘననని దుజారిక్ అన్నారు.

## వలస కార్మికులకి రోజుకి రెండు గ్యాస్ సిలిండర్లు



న్యూఢిల్లీ : ఎల్‌పిజి గ్యాస్ కొరత వల్ల దేశంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వలస కార్మికుల సంగతి సరేసరి. ఈ నేపథ్యంలో వలస కార్మికులని దృష్టిలో ఉంచుకుని రోజుకి 5 కేజల గ్యాస్ సిలిండర్ అడ్రస్ ప్రూఫ్ లేకుండా.. ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి కొనుగోలు చేయవచ్చని ఇటీవల కేంద్రం ప్రకటించింది. ఐదు కేజీల గ్యాస్ సిలిండర్ సమీపంలో ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్ల దగ్గర అందుబాటులో ఉంటుందని పెట్రోలియం శాఖ తెలిపింది. తాజాగా మంగళవారం వలసకార్మికులకు ఇచ్చే గ్యాస్ సిలిండర్ల సంఖ్యను కేంద్రం డబుల్‌కి పెంచింది. అంటే వలస కార్మికులు రోజుకి రెండు ఐదు కేజీల ఎల్‌పిజి సిలిండర్లను కొనుగోలు చేసేందుకు మంత్రిత్వశాఖ వీలు కల్పించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు మంత్రిత్వశాఖ లేఖ రాసింది. మార్చి 21వ తేదీన రాష్ట్రాల చీఫ్‌లకు రాసిన లేఖలో వలస కార్మికులకు ఐదు కేజీ సిలిండర్‌లను ఓఎంసి (ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు)ల సహాయంతో ఇవ్వాలని లేఖ రాసింది. అయితే ఈ లేఖలో రాసిన దానికంటే 20 శాతం పరిమితికి మించి పెంచడం జరిగిందని, వలస కార్మికులకు సిలిండర్లను అందుబాటులో ఉంచాలని పెట్రోలియం శాఖ తాజాగా రాష్ట్రాలకు రాసిన లేఖలో పేర్కొంది.

# ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ఇళ్లు నిర్మిస్తుంటే.. కాంగ్రెస్ కూలుస్తుంది




తిరువనంతపురం : కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇస్తుంటే.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు మాత్రం పేదల ఇళ్లను కూల్చివేయడానికి బుల్డోజర్లను పంపే విధానాన్ని అనుసరిస్తున్నాయని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు మరియం ధావలే విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సోమవారం తిరువనంతపురంలో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఐదు లక్షల పేద కుటుంబాలకు ఇళ్లు కల్పించడం ద్వారా ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని ఆమె గుర్తు చేశారు. అలాగే, దేశవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో కేరళ ప్రభుత్వం వారికి అండగా నిలిచిందని తెలిపారు. అలాగే, దేశంలోని అనేక రాష్ట్రాల్లో ప్రజలు తినడానికి తిండి కూడా లేకుండా వీధుల్లోనే అవస్థలు పడుతుంటే.. కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం మాత్రమే తీవ్ర పేదరిక నిర్మూలనను అమలు చేయగలిగిందని కూడా ప్రశంసించారు. అలాగే, ప్రముఖ సినీనటి, సామాజిక కార్యకర్త రోహిణి మొల్లేటి ఎల్‌డిఎఫ్ అభ్యర్థుల తరుపున విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. లాస్‌పేట్‌లో ఆర్.రాజంగం (సిపిఎం), ఉజవర్‌కరైలో ఎన్.కలైనాథన్ (సిపిఐ), తిరుభవనైలో ఎం.దక్షిణా మూర్తి (సిపిఎం) నుంచి రోహిణి నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వ్యక్తమయింది.

## చొరబాటుదారులపై మాట్లాడతారే తప్ప తరిమేయరు

సిల్చర్: అస్సాంలో పదేళ్లకు పైగా అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రం నుంచి చొరబాటుదారులను భాజపా వెనక్కి పంపలేకపోయిందని ఆ పార్టీ, కేంద్రమంత్రి అమిత్ షాపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కచార్ జిల్లాలోని బోర్ఖోలాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. "అస్సాంకు అమిత్ షా ఎప్పుడు వచ్చినా బంగ్లాదేశ్ చొరబాటులదారులపైనే మాట్లాడతారు. అక్రమ వలసదారులను తరిమేయకపోగా వారిని పోషిస్తూనే వారి పేరుతో రాజకీయాలు చేస్తారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ.. 2005 నుంచి 2013 మధ్య 88,792 చొరబాటుదారులను దేశం నుంచి బహిష్కరించింది. మోదీ ప్రభుత్వం 2014 నుంచి 2019 మధ్య 2,566 మంది అక్రమ వలసదారులను మాత్రమే తొలగించింది. భాజపా, మోదీ, అమిత్ షాలు ఎన్నికలు హామీలు ఇస్తారు కానీ వాటిని అమలుచేయరు. ఎన్నికల్లో గెలుపొందాలనే ఉద్దేశంతోనే రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను భాజపా దుర్వినియోగం చేసింది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో ముస్లింలు, దళితులు, ఆదివాసులు అధిక సంఖ్యలో ఉన్న ప్రాంతాల నుంచి వారిని తొలగించి ఇతర వర్గాల ప్రజలను చేర్చారు. గ్రీన్ ఫీల్డ్ పేరుతో అస్సాంలో వేల ఎకరాలను బడా పారిశ్రామికవేత్తలకు మోదీ ప్రభుత్వం అప్పగించింది. అస్సాంలో భూమి, అడవులు, నీరు, ఇంధనం, ఖనిజ సంపద, గనులు దోపిడీకి గురవుతున్నాయి. అవినీతిలో కూరుకుపోయిన అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మకు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చింది. దేశాన్ని కాపాడాలంటే భాజపాకు ఓటు వేయకూడదు" అని ఖర్గే పిలుపునిచ్చారు.

## విద్వేషాలతో గెలవాలనే బిజెపి కుట్రలను తిప్పికొట్టండి



భవానీపూర్ : అసోంలో జరగబోయే ఎన్నికల్లో అవినీతి, మతతత్వ, విద్వేషాలతో గెలవాలనకునే బిజెపి కుట్రలను తిప్పికొట్టాలని సిపిఎం సీనియర్ నాయకురాలు అగ్రనేత బృందాకరత్ ఓటర్లకు సూచించారు. అసోం సిఎం హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత హామీలను సునితంగా గమనించాలని కోరారు. అసోంలోని భవానిపూర్-సర్భోగ్ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి పోటీ చేస్తున్న, ప్రతిపక్ష పార్టీల మద్దతు కలిగిన సిపిఎం అభ్యర్థి కామ్రేడ్ మనోరంజన్ తాలూక్దార్‌కు మద్దతుగా బార్పేట రోడ్డు సమీపంలోని గైబాంధా, సరూపేట వద్ద రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా బృందాకరత్ మాట్లాడుతూ.. ఐదు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలవటానికి బిజెపి ఓటర్లను మభ్యపెట్టేలా ప్రచారం చేస్తుందన్నారు. అసోం సిఎం హిమంత బిశ్వ శర్మ మైనార్టీలపై చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ హద్దులు దాటి మరీ రెచ్చగొడుతున్న బిజెపి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ సభల్లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, అసోం రాష్ట్ర కార్యదర్శి సుప్రకాష్ తాలూక్దార్ హేమెన్ దాస్, అభ్యర్థి మనోరంజన్ తాలూక్దార్‌తో పాటు ఇతర ప్రతిపక్ష నాయకులు ప్రసంగించారు. ఈ సభలకు భారీ సంఖ్యలో మద్దతుదారులు హాజరయ్యారు.

## ఖండూపై సీబీఐ విచారణకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ: అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూపై వచ్చిన బంధుప్రీతి ఆరోపణలను సీబీఐ విచారించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆయన కుటుంబ సభ్యులకు చెందిన సంస్థలకు రూ. 1,270 కోట్ల విలువ చేసే ప్రభుత్వ పనుల కాంట్రాక్టులు అప్పగించినట్టుగా వచ్చిన ఆరోపణలపై రెండు వారాల్లోగా ప్రాథమిక విచారణ పూర్తి చేయాలని సుప్రీంకోర్టు సోమవారం సీబీఐని ఆదేశించింది. 2015 జనవరి 1 నుంచి 2025 డిసెంబరు 31 వరకూ పదేళ్ల కాలంలో జారీ అయిన పనులు, కాంట్రాక్టులు, వర్క్ ఆర్డర్లపై విచారణ జరపాలని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం సీబీఐని కోరింది. ఈ అంశంపై విచారణ ఏ స్థాయిలో ఉన్నదీ తెలిపే నివేదికను 16 వారాల్లోగా సమర్పించాలని ఆదేశించింది. సేవా మోన్ రీజియన్ ఫెడరేషన్, వాలంటరీ అరుణాచల్ సేన అనే స్వచ్ఛంద సంస్థలు దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందిస్తూ కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. గడచిన పదేళ్లలో అరుణాచల్ ప్రభుత్వం... పెమా ఖండూ కుటుంబ సభ్యులకు చెందిన నాలుగు సంస్థలకు రూ 1,270 కోట్ల విలువ చేసే పనులు మంజూరు చేసిందని స్వచ్ఛంద సంస్థలు కోర్టుకు తెలియజేశాయి.

## ఎన్సీపీ నాయకుడి హత్య కేసులో అమిత్ జోగికి జీవిత ఖైదు

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి అజిత్ జోగి తనయుడు అమిత్ జోగికి ఆ రాష్ట్ర హైకోర్టు జీవిత ఖైదు శిక్ష విధించింది. 2003లో ఎన్సీపీ నాయకుడు రామావతార్ జగ్గి హత్యకు ప్రధాన కుట్రదారుడు, కారకుడు అమిత్ జోగి అని న్యాయస్థానం నిర్ధారించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ సిన్హా, జస్టిస్ అరవింద్ కుమార్ వర్మతో కూడిన ధర్మాసనం ఈ నెల 2న వెలువరించిన తీర్పు ప్రతి సోమవారం అందుబాటులోకి వచ్చింది. ఈ కేసులో అమిత్ జోగిని నిర్దోషిగా ప్రకటించిన ట్రయల్ కోర్టు ఆదేశాలను కొట్టివేసింది. నమోదైన సాక్ష్యాలకు భిన్నంగా ట్రయల్ కోర్టు తీర్పు ఇవ్వడం చట్టవిరుద్ధమంటూ తీవ్రంగా ఆక్షేపించింది. భారత శిక్షా స్మృతిలోని హత్య(302), నేరపూరిత కుట్ర (120-బి) సెక్షన్ల కింద దోషిగా నిర్ధారిస్తూ అమిత్ జోగికి హైకోర్టు శిక్ష ఖరారు చేసింది. రూ.వెయ్యి జరిమానా కూడా విధించింది. ఈ మొత్తం చెల్లించకపోతే మరో ఆరు నెలలు అదనంగా జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని తెలిపింది.

# భారత వృద్ధి అంచనాలకు కోత

: ప్రస్తుత అంతర్జాతీయ ఉద్రిక్తతలు, ఇంధన వనరుల సరఫరాలో ఏర్పడిన ఆటంకాలతో భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి తగ్గొచ్చని ఐసీఐసీఐ బ్యాంక్ ఓ రిపోర్ట్‌లో అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2026-27లో భారత జీడీపీని గతంలో అంచనా వేసిన 7.2 శాతం నుంచి 6.8-6.9 శాతానికి తగ్గిస్తున్నట్లు పేర్కొంది. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగడం, సరఫరా గొలుసులో తలెత్తిన అవరోధాలు దేశీయ ఉత్పత్తిపై ప్రభావం చూపుతున్నాయని బ్యాంక్ ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా పారిశ్రామిక రంగానికి అవసరమైన ఇంధన సరఫరాపై ఈ నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. "పారిశ్రామిక ఇంధన సరఫరాపై ఆంక్షలు ఉన్నందున, గృహ అవసరాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. దీనివల్ల ఎరువులు, సిరామిక్స్, లోహాలు, గాజు వంటి రంగాల ఉత్పత్తి ప్రభావితమయ్యే అవకాశం ఉంది" అని ఐసీఐసీఐ బ్యాంక్ నివేదిక స్పష్టం చేసింది. గతంలో 2022లో ఇంధన ధరలు పెరిగినప్పుడు

తయారీ రంగం ఏ విధంగా మందగించిందో గుర్తు చేసింది. ప్రస్తుతం మార్చి నెల తయారీ పీఎంఐ 53.9కి పడిపోవడం తక్షణ ప్రభావానికి నిదర్శనమని పేర్కొంది. విదేశీ వాణిజ్యం, చమురు ధరల ప్రభావంపై ఐసీఐసీఐ బ్యాంక్ ఆందోళన వ్యక్తం చేసింది. చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల వద్ద కొనసాగడం వృద్ధికి ప్రతికూలమని తెలిపింది. చమురు ధరలు 111 డాలర్ల వద్ద ఉన్నప్పుడు (2012-14) వాస్తవ జీడీపీ 5.7 శాతానికి పడిపోయిన



విషయాన్ని గుర్తు చేసింది. ప్రస్తుతం సరఫరా పరిమితులు హోర్ముజ్ జలసంధి దిగ్బంధనం వల్ల ఎగుమతులు దెబ్బతినడం వంటి అంశాలు 2025-26లోని నాలుగో త్రైమాసికం, 2026-27లో మొదటి త్రైమాసికంపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఐసీఐసీఐ బ్యాంక్ తన నివేదికలో

వెల్లడించింది. ఎగుమతుల్లో 15 శాతం వాటా ఉన్న గల్ఫ్ దేశాలకు రవాణా నిలిచిపోవడం కూడా ఈ వృద్ధి కోతకు మరో ప్రధాన కారణమని తెలిపింది.

# 2030కి మరో 25 లక్షల ఉద్యోగాలు



దేశీయ ఆరోగ్య సంరక్షణ, ఔషధ రంగాల్లో 2030 నాటికి 20-25 లక్షల కొత్త ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని ఉద్యోగ కన్సల్టెన్సీ సంస్థ అడెకో ఇండియా అంచనా వేసింది. ఈ రెండు రంగాలు సామర్థ్య-ఆధారిత వృద్ధి దశలోకి ప్రవేశిస్తున్నాయని పేర్కొంది. కార్మిక శక్తిలో 30-35% మందికి నైపుణ్యాల పునఃశ్చరణ అవసరమని తెలిపింది. ఆసుపత్రులు, ఆయుష్, వృద్ధుల సంరక్షణ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, డయాగ్నొస్టిక్స్, టెలిమెడిసిన్, క్లినికల్ పరిశోధన, పబ్లిక్ హెల్త్ సిస్టమ్స్ వంటి రంగాల్లో నియామకాలు ఎక్కువగా స్పెషలైజేషన్, టెక్నాలజీ నైపుణ్యాలున్న వారికి లభిస్తాయని నివేదిక వివరించింది. 100 మందికి పైగా క్లయింట్ల నుంచి సేకరించిన వివరాల ఆధారంగా ఈ నివేదిక రూపొందించినట్లు అడెక్కో తెలిపింది. విశ్వసనీయ మార్కెట్ పరిశోధన ఆధారాలు కూడా తోడయ్యాయి. ఈ నివేదిక ప్రకారం.. ఆరోగ్య సంరక్షణ, ఔషధ రంగాల్లో వృద్ధి ఆర్థిక ప్రాబల్యంతో ముడిపడి ఉంటుంది. ఇది 2022లో జీడీపీలో 3.3 శాతంగా ఉండగా.. క్లినికల్ పరిశోధనా కార్యకలాపాలు, డిజిటల్ ఆరోగ్య స్వీకరణ, ఫార్మాస్యూటికల్ అభివృద్ధి, తయారీని ప్రపంచ వ్యాప్తంగా నిరంతరం అవుట్‌సోర్సింగ్ చేయడం వంటి వాటి మద్దతుతో 2030 నాటికి 5 శాతానికి చేరుకుంటుందని అడెక్కో ఇండియా అంచనా వేసింది. డయాగ్నొస్టిక్స్, ప్రివెంటివ్ హెల్త్‌కేర్, టెలిమెడిసిన్ వంటివి రెండో, మూడో అంచె పట్టణాలకూ విస్తరిస్తుండటంతో వీటికి గిరాకీలో 20-25% పెరుగుదల ఉంటుంది. సంక్లిష్ట జనరిక్స్, స్పెషాల్టీ థెరపీల, బయోలాజిక్స్ వైపు జరుగుతున్న మార్పునకు అనుగుణంగా, అధునాతన ఆర్ అండ్ డీ, రెగ్యులేటరీ ఉద్యోగాల కోసం నియామకాలు 25-30% పెరుగుతాయి. నియామకాల్లో 65-70% బెంగళూరు, హైదరాబాద్, ముంబయి, చెన్నై, దిల్లీ-ఎన్‌సీఆర్‌లలోనే కేంద్రీకృతమై ఉంటాయి. ఆసుపత్రి నెట్‌వర్క్‌లు, తయారీ క్లస్టర్‌లు, వికేంద్రీకృత డెలివరీ నమూనాల విస్తరణ మద్దతుతో పుణె, అహ్మదాబాద్, కోయంబత్తూర్ వంటి రెండో, మూడో అంచె నగరాల్లోనూ ఈ నియామకాలు క్రమంగా పెరుగుతున్నాయని అడెక్కో ఇండియా అసోసియేట్ డైరెక్టర్, హెడ్ ఆఫ్ సేల్స్-పర్మనెంట్ రిక్రూట్‌మెంట్ పీయుష్ సప్రూ వెల్లడించారు.

# జైప్రకాష్ అసోసియేట్స్ కొనుగోలులో అదానీకి గ్రీన్ సిగ్నల్

జైప్రకాష్ అసోసియేట్స్ కొనుగోలు వ్యవహారంలో అదానీ ఎంటర్‌ప్రైజెస్‌కికి గ్రీన్ సిగ్నల్ లభించింది. దివాళా ప్రక్రియలో ఉన్న జైప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్ (జేఏఎల్) కోసం అదానీ ఎంటర్‌ప్రైజెస్ వేసిన రూ. 14,543 కోట్ల బిడ్‌పై మధ్యంతర స్టే ఇవ్వాలని మైనింగ్ దిగ్గజం వేదాంత చేసిన సవాలును సుప్రీంకోర్టు తిరస్కరించింది. వేదాంతతో పాటు ఇతర పక్షాలు తమ వాదనలను నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌ఏటీ) ముందు వినిపించాలని ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విషయంలో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. ఈ కేసుకు సంబంధించి తుది విచారణ ఏప్రిల్ 10న ఎన్‌సీఎల్‌ఏటీ చేపడుతుందని, ఈ దశలో జోక్యం చేసుకోవడంలో కారణం లేదని కోర్టు అభిప్రాయపడింది. ఇదే సమయంలో ఈ విషయాన్ని ఔట్-ఆఫ్-టర్న్ పద్ధతిలో విచారించాలని కోర్టు ట్రిబ్యునల్‌కు సూచించింది. ఒక రోజులో వాదనలు పూర్తవకపోతే, విచారణను తర్వాతి పనిరోజు కొనసాగించాలని కోర్టు తెలిపింది.(




# హోర్ముజ్ సంక్షోభంతో భారీగా



## చమురు ధరలు పెంచిన సౌదీ అరేబియా

హోర్ముజ్ జలసంధిలో నెలకొన్న అంతరాయాలు ప్రపంచ ఇంధన మార్కెట్లపై తీవ్రంగా ప్రభావితం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియా ఆసియా రిఫైనరీలకు ముడి చమురు ధరను రికార్డు స్థాయికి పెంచిందని బ్లూమ్‌బెర్గ్ నివేదిక వెల్లడించింది. హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ ఆంక్షలు, అదనపు సుంకాలు వసూలు చేస్తుండటంతో మే నెలకు సంబంధించిన బెంచ్‌మార్క్ ధర కంటే అరబ్ లైట్ క్రూడ్ ఆయిల్‌ను సౌదీ ఆరామ్‌కో 19.50 డాలర్లు ఎక్కువకు విక్రయిస్తున్నట్టు బ్లూమ్‌బెర్గ్ తెలిపింది. ఇప్పటికే అమెరికా-ఇరాన్ యుద్ధం కారణంగా హోర్మూజ్ జలసంధి మూతబడటంతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. అయితే, ఈ ఉద్రిక్త పరిస్థితులు ఎక్కువ కాలం కొనసాగే అవకాశాలున్నాయనే సందేహాలతో సౌదీ ఆరామ్‌కో ధరలు పెంచినట్టు బ్లూమ్‌బర్గ్ స్పష్టం చేసింది. అయితే, మార్కెట్ వర్గాలు మాత్రం సౌదీ 40 డాలర్ల వరకు పెంచుతుందని భావించినప్పటికీ, అనుకున్న దానికంటే తక్కువ పెంచింది. కానీ, 19.50 డాలర్ల పెంపు కూడా చారిత్రాత్మక రికార్డు అని వారు పేర్కొన్నారు.

## ట్రంప్ డెడ్‌లైన్ వేళ.. నష్టాల్లో దేశీయ మార్కెట్ సూచీలు




దేశీయ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు మన సూచీలపై ప్రభావం చూపిస్తున్నాయి. ఉదయం 9.24 గంటల సమయంలో సెన్సెక్స్ 529 పాయింట్లు కోల్పోయి, 73,576 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 155 పాయింట్లు నష్టపోయి, 22,813 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్ ఒక దశలో 700 పాయింట్లకు పైగా కుంగింది. నిఫ్టీ సూచీలో హిందాల్కో, ఓఎన్‌జీసీ, విప్రో, కోల్ ఇండియా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్, మ్యాక్స్ హెల్త్‌కేర్, ఎటర్నల్, ఐషర్ మోటార్స్, ఎంఅండ్ఎం స్టాక్స్ నష్టాల్లో ఉన్నాయి. హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు విధించిన గడువుకు కొన్ని గంటలే మిగిలి ఉన్నవేళ.. పశ్చిమాసియా యుద్ధం ఏ క్షణాన ఏ మలుపు తీసుకుంటుందోనన్న తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇరాన్‌ను ఒక్క రాత్రిలోనే మట్టుపెట్టగలమని ట్రంప్ పేర్కొనడంతో చమురు భయాలు మరోరోజు కొనసాగాయి. దాంతో ఒక బ్యారెల్ చమురు ధర 110 డాలర్ల పైనే కొనసాగుతోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 93.07కి పడిపోయింది.

## యుద్ధ ప్రభావిత రంగాలకు మద్దతు ఇస్తాం



పశ్చిమాసియా సంక్షోభంతో, దేశీయంగా ప్రభావితమైన రంగాలకు మద్దతు ఇవ్వడానికి, మూలధన వ్యయాల్ని పెంచడానికి ప్రభుత్వానికి తగినంత ద్రవ్యపరమైన వెసులుబాటు ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం వెల్లడించారు. యుద్ధం వల్ల తలెత్తుతున్న పరిస్థితిని ఎదుర్కోవడానికి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వడ్డీ రేట్లు మరింత తగ్గించేందుకు వీలుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆర్థిక వ్యవస్థ దెబ్బతినకుండా మెరుగైన విధానాలు అనుసరించిన ఫలితం ఇప్పుడు కలిసొస్తోందని పేర్కొన్నారు. అధిక అప్పులు, భారీ ద్రవ్యలోటు కలిగిన అనేక దేశాలు ప్రస్తుత సంక్షోభ సమయంలో ఇబ్బంది పడుతున్నాయని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ (ఎన్‌ఐపీఎఫ్‌పీ) కార్యక్రమంలో మంత్రి వివరించారు. దశాబ్ద కాలంగా ద్రవ్య క్రమశిక్షణ పాటించినందునే.. ముడిచమురు ధర 50% పెరిగినా, మన దేశంలో డీజిల్, పెట్రోల్ రిటెయిల్ ధరలు పెంచలేదని, కీలక పెట్రో ఉత్పత్తులకు, దేశీయ టారిఫ్ ప్రాంతంలో పని చేసే ప్రత్యేక ఆర్థిక మండళ్ల (ఎస్‌ఈజెడ్)కు నిర్దిష్ట మినహాయింపులు ఇచ్చినట్లు వివరించారు. మార్చి 26న పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూ.10 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని ప్రభుత్వం తగ్గించడాన్నీ గుర్తు చేశారు. ఎగుమతులను నిరుత్సాహ పరచి, దేశీయంగా సరఫరాల్లో కొరత లేకుండా చూసేందుకు డీజిల్‌పై లీటరుకు రూ.21.50, విమాన ఇంధనం (ఏటీఎఫ్)పై లీటరుకు రూ.29.50 చొప్పున ఎగుమతి సుంకాన్ని విధించామన్నారు.

## ఎయిరిండియా సిఇఒ విల్సన్ రాజీనామా




ఎయిరిండియా సిఇఒ క్యాంప్‌బెల్ విల్సన్ రాజీనామా చేశారు. 2022 జనవరిలో టాటా గ్రూప్ ప్రభుత్వం నుండి ఎయిరిండియాను స్వాధీనం చేసుకుంది. 2022 మార్చిలో తలెత్తిన వివాదం నేపథ్యంలో, టర్కిష్ ఎయిర్‌లైన్స్ మాజీ చైర్మన్ ఇల్కర్ అయ్సి ఎయిరిండియా సిఇఒ పదవిని స్వీకరించేందుకు నిరాకరించడంతో అదే ఏడాది జులైలో విల్సన్ ఎయిరిండియా సిఇఒ, ఎండిగా నియమితులయ్యారు. విల్సన్ రాజీనామా చేయాలనే తన నిర్ణయాన్ని వ్యక్తం చేశారని, ఆ విషయాన్ని బోర్డుకు తెలిపారని, వెంటనే రాజీనామా చేశారని సంబంధిత వర్గాలు తెలిపాయి. విల్సన్ పదవీకాలం 2027తో ముగియనున్నప్పటికీ.. ముందుగానే ఆయన రాజీనామా చేశారని అన్నారు. ఎయిరిండియా అనుబంధ సంస్థ ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ మేనేజింగ్ డైరెక్టర్ అలోక్ సింగ్ తన పదవీకాలం పూర్తి కావడంతో వైదొలిగారు. దీంతో ఈ ఏడాది మార్చి 19 నుండి ఆ పదవి ఖాళీగానే ఉంది. గతేడాది జూన్12న లండన్ వెళ్తున్న ఎయిరిండియా విమానం అహ్మదాబాద్ నుండి బయలుదేరిన కొద్దిసేపటికే కూలిపోయిన సంగతి తెలిసిందే. 242 మంది ప్రయాణికుల్లో ఒకరు మినహా మిగిలిన వారంతా ఆ ప్రమాదంలో మరణించారు. ఈ ఘటనపై విల్సన్ తీవ్ర విమర్శలను ఎదుర్కొంటున్నారు.

## పిఎన్‌బి కస్టమర్లకు అలర్ట్.. ఈనెల 15 తర్వాత ఆ ఖాతాలు క్లోజ్!




పంజాబ్ నేషనల్ బ్యాంక్ కస్టమర్లకు బిగ్ అలర్ట్. మూడు సంవత్సరాలుగా ఎలాంటి ట్రాన్సాక్షన్స్ జరపని ఖాతాలు, జీరో బ్యాలెన్స్ ఉన్న అకౌంట్లను క్లోజ్ చేసేందుకు నిర్ణయం తీసుకుంది పంజాబ్ నేషనల్ బ్యాంక్. ఈ నెల 16వ తేదీ నుంచి ట్రాన్సాక్షన్ జరగని ఖాతాలను క్లోజ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఖాతాలు ఇనాక్టివ్ గా ఉండటం వల్ల మోసాలు జరిగే ప్రమాదం పొంచి ఉందని ఈ సందర్భంగా వెల్లడించింది. ఒకవేళ వినియోగదారులు తమ అకౌంట్లు కొనసాగించాలని కుంటే ఈ నెల 15వ తేదీలోపు కేవైసీ అప్డేట్ చేసుకోవాలని సూచనలు చేసింది. దాంతో పాటు మనీ ట్రాన్జక్షన్స్ కూడా రెగ్యులర్ గా చేయాలని కోరింది. లేకపోతే ఖాతాలు మాత్రం క్లోజ్ చేయడం పక్కా అని వెల్లడించింది.

# యువతలో సడెన్ హార్ట్ ఎటాక్ దీని వెనుక అసలు కథ ఇదే!




ఇటీవలి కాలంలో గుండె సంబంధిత వ్యాధులు సర్వసాధారణం అయిపోయాయి. ముఖ్యంగా యువతలో కూడా గుండెపోటు కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. గుండె నరాలలో అడ్డంకి ఏర్పడటం గుండెపోటుకు ప్రధాన కారణం. గుండె ధమనులలో కొవ్వు లేదా కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల రక్త ప్రసరణ సరిగ్గా జరగదు. దీనివల్ల గుండెకు తగినంత రక్తం, ఆక్సిజన్ అందక గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. వైద్య పరిభాషలో దీనిని కరోనరీ ఆర్టరీ వ్యాధి అంటారు. అయితే గుండెలో ఈ అడ్డంకి అకస్మాత్తుగా ఏర్పడదు. దీర్ఘకాలిక ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారణంగా ఇది సంభవిస్తుంది. ఈ సమస్య లక్షణాలు చాలా కాలం క్రితమే కనిపించినప్పటికీ, చాలా మంది వాటిని నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రమాదం అంచులకు చేరుతుంటారు. గుండెలో అడ్డంకికి అత్యంత సాధారణ లక్షణం ఛాతీ నొప్పి. ఛాతీలో ఒత్తిడి వంటి నొప్పి ఉంటుంది. ఈ నొప్పి కొన్నిసార్లు ఎడమ చేయి, భుజం, మెడ నుంచి దవడకు వ్యాపిస్తుంది. కొంతమంది మామూలుగా నడుస్తున్నప్పుడు కూడా ఆయాసపడుతుంటారు. గుండెకు సరైన మోతాదులో రక్తం అందకపోవడం వల్ల శరీరానికి ఆక్సిజన్ లోపిస్తుంది. దీనివల్ల స్వల్ప శారీరక శ్రమ చేసినా కూడా శ్వాస వేగంగా సాగుతుంది. అంతేకాకుండా అకస్మాత్తుగా తల తిరగడం, కారణం తెలియకుండా చెమట పట్టడం కూడా గుండె సంబంధిత సమస్యలకు సంకేతాలు కావచ్చు. వైద్యుల ప్రకారం కుటుంబంలో గుండె జబ్బులు, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ ఫ్యామిలీ హిస్టరీ ఉన్న వారికి ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఇవన్నీ కరోనరీ ఆర్టరీ వ్యాధి లక్షణాలు. ఎవరికి ఎక్కువ ప్రమాదం ఉందో తెలిసింది కాబట్టి గుండె సంబంధిత వ్యాధులకు దూరంగా ఉండటానికి ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం, రక్తపోటును అదుపులో ఉంచుకోవడం వంటివి అవసరమని వైద్యులు సూచిస్తున్నారు.

# చిన్న తప్పుతో హెల్త్ ప్రాబ్లమ్స్!



వంటనూనె కొనేటప్పుడు చాలామంది ప్యాకెట్ లేదా ప్లాస్టిక్ బాటిల్ ఎంచుకుంటారు. అయితే ఆరోగ్యానికి ఏది సురక్షితం అనే విషయంలో 99 శాతం మంది తెలియక తప్పులు చేస్తుంటారు. మనం వాడే నూనె నాణ్యత ఎంత ముఖ్యమో, దానిని ఏ విధంగా నిల్వ చేస్తున్నాం అనేది కూడా మన ఆరోగ్యంపై అంతే ప్రభావం చూపుతుంది. చాలామంది తక్కువ ధరకే లభిస్తాయని ప్లాస్టిక్ పౌచ్‌లు కొంటుంటారు. కానీ ఈ ప్లాస్టిక్ పొరలు ఎండ తగిలినప్పుడు లేదా వేడి వాతావరణంలో ఉన్నప్పుడు కరిగి నూనెలో కలిసే ప్రమాదం ఉంది. ప్లాస్టిక్ బాటిళ్లు కొంచెం గట్టిగా ఉన్నా, వాటిలో ఎక్కువ కాలం నూనె నిల్వ ఉండటం వల్ల ప్లాస్టిక్‌లోని రసాయనాలు నూనెలోకి చేరే అవకాశం ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ సైన్సెస్ నిర్వహించిన అధ్యయనం ప్రకారం, ప్లాస్టిక్ పౌచ్‌లలో నిల్వ ఉంచే నూనెలు ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరంగా మారుతున్నాయి. ప్లాస్టిక్ తయారీలో ఉపయోగించే బిస్ఫినాల్-ఏ (ఃఖం), థాలేట్స్ వంటి రసాయనాలు నూనెలో సులభంగా కరిగిపోతాయి. ఇవి మన శరీరంలో చేరి హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తాయి. ముఖ్యంగా ఎండాకాలంలో ప్లాస్టిక్ నుండి వెలువడే విషపూరిత అణువులు వేగంగా నూనెలోకి విడుదలవుతాయి. దీనివల్ల థైరాయిడ్ సమస్యలు, సంతానలేమి వంటి దీర్ఘకాలిక ఆరోగ్య ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. చాలామంది నూనె ప్యాకెట్లను కొనుగోలు చేసిన తర్వాత, వాటిని తిరిగి ప్లాస్టిక్ డబ్బాల్లోనే నిల్వ చేస్తారు. నూనెకు వెలుతురు, వేడి తగిలినప్పుడు అది వేగంగా ఆక్సీకరణకు గురవుతుంది. ఈ ప్రక్రియ వల్ల నూనెలోని పోషకాలు నశించి, అది విషపూరితంగా మారుతుంది. ప్లాస్టిక్ డబ్బాల్లో నూనెను నిల్వ ఉంచడం వల్ల అందులోని కెమికల్స్ నూనెతో చర్య జరిపి దాని గుణాన్ని మార్చేస్తాయి. మనం ఆరోగ్యకరమైన నూనెను వాడుతున్నామని అనుకున్నా, నిల్వ చేసే విధానం సరిగ్గా లేకపోతే అది శరీరానికి మేలు చేయకపోగా కీడు చేస్తుంది. వంటనూనెను ఎల్లప్పుడూ గాజు సీసాలు లేదా స్టీల్ కంటైనర్లలో మాత్రమే నిల్వ చేయాలి. నూనె ప్యాకెట్లు లేదా ప్లాస్టిక్ బాటిళ్లు కొన్న వెంటనే, వాటిని స్టీల్ లేదా గాజు పాత్రల్లోకి మార్చుకోవడం ఉత్తమమైన పద్ధతి. నూనె డబ్బాలను ఎప్పుడూ చల్లని, చీకటిగా ఉండే ప్రదేశంలో ఉంచాలి. స్టవ్ పక్కన లేదా ఎండ తగిలే చోట నూనెను ఉంచకూడదు.

# ఆవలింతల ఎందుకు వస్తాయి..?



ఆవలింతలు అదుపు తప్పి వస్తున్నాయా? పగటిపూట కూడా మీరు విపరీతమైన ఆవలింతలతో ఇబ్బంది పడుతున్నారా? అయితే మీ శరీరం ఒక ప్రమాదకరమైన అనారోగ్యానికి సంకేతం ఇస్తోంది. గుండె సమస్యల నుండి శ్వాసకోస ఇబ్బందుల వరకు.. తరచుగా వచ్చే ఆవలింతల వెనుక అనేక ఆరోగ్య కారణాలు దాగి ఉన్నాయి. ఆఫీసులో పని చేస్తున్నప్పుడో లేదా పుస్తకం పట్టుకుని చదువుతున్నప్పుడో అకస్మాత్తుగా ఆవలింతలు రావడం సహజం. అప్పుడు మనకు నిద్ర సరిపోలేదని అనుకుంటాము. కానీ ఈ ఆవలింతలు ప్రతిరోజూ, పదే పదే వస్తుంటే మాత్రం ఖచ్చితంగా అలర్ట్ అవ్వాల్సిందే. తరచుగా వచ్చే ఆవలింతలు కేవలం అలసటకు సంకేతం మాత్రమే కాదు, మన శరీరంలో ఏదో అసాధారణ స్థితి నెలకొందని చెప్పడానికి మెదడు చేసే ప్రయత్నం అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మెదడు తన ఉష్ణోగ్రతను నియంత్రించుకోవడానికి, చురుకుదనాన్ని పెంచుకోవడానికి చేసే ఒక సహజమైన ప్రక్రియే ఆవలింత. నిద్రలో అవాంతరాలు: రాత్రిపూట స్మార్ట్‌ఫోన్ స్క్రీన్‌ల ముందు గడపడం వల్ల నిద్ర నాణ్యత తగ్గుతుంది. దీనివల్ల పగటిపూట మేల్కొని ఉండటానికి మెదడు పదే పదే ఆవలింతలను ఆశ్రయిస్తుంది. డీహైడ్రేషన్: శరీరంలో నీటి శాతం తగ్గినప్పుడు రక్త ప్రసరణ మందగిస్తుంది. ఫలితంగా త్వరగా అలసట చెంది ఆవలింతలు పెరుగుతాయి. మిర్రర్ న్యూరాన్లు: ఎదుటివారు ఆవలింత తీయడం చూసినప్పుడు మనకు కూడా రావడం అనేది మెదడులోని మిర్రర్ న్యూరాన్‌ల వల్ల కలిగే న్యాచురల్ ఇమిటేషన్. స్లీప్ అప్నియా: నిద్రలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం వల్ల ఆక్సిజన్ స్థాయిలు తగ్గి, పగటిపూట విపరీతమైన అలసట కలుగుతుంది. ఆక్సిజన్ లోపం: ఊపిరితిత్తులు లేదా గుండె రక్తానికి తగినంత ఆక్సిజన్‌ను అందించలేనప్పుడు తరచుగా ఆవలింతలు వస్తాయి. నిద్ర రుగ్మతలు: నార్కోలెప్సీ మరియు దీర్ఘకాలిక నిద్రలేమి వంటి సమస్యల వల్ల శరీరం సరిగ్గా విశ్రాంతి తీసుకోలేకపోతుంది. ఒత్తిడి తగ్గింపు: యోగా, ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతతను పొందాలి. ఆహార నియమాలు: నిద్రపోయే ముందు భారీ ఆహారం తీసుకోవడం మానుకోవాలి.

# ఎడాపెడా తినేస్తే లేనిపోని చిక్కులు..



బొప్పాయిలోని పోషకాలు అనేక వ్యాధులను కూడా నివారించగలవు. ఈ పండు ఆరోగ్యానికి ఎంత మేలు చేసేదైనప్పటికీ, కొన్ని రకాల వ్యాధులతో బాధపడేవారి ఆరోగ్యానికి బొప్పాయి అంత మంచిది కాదు. అంటే బొప్పాయి అందరికీ ఒకే విధంగా ప్రయోజనం చేకూర్చదన్నమాట. బొప్పాయి పోషకమైన పండు. ఈ పండులో అవసరమైన విటమిన్లు, అనేక ఇతర ఆరోగ్య ప్రయోజనాలు అందించే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పండులో విటమిన్ సితో పాటు ఫైబర్, కెరోటిన్, విటమిన్ ఇ, ఎ, శరీరానికి చాలా ప్రయోజనకరమైన అనేక ఇతర ఖనిజాలు కూడా ఉన్నాయి. బొప్పాయిలోని పదార్థాలు అనేక వ్యాధులను కూడా నివారించగలవు. ఈ పండు ఆరోగ్యానికి ఎంత మేలు చేసేదైనప్పటికీ, కొన్ని రకాల వ్యాధులతో బాధపడేవారి ఆరోగ్యానికి బొప్పాయి అంత మంచిది కాదు. అంటే బొప్పాయి అందరికీ ఒకే విధంగా ప్రయోజనం చేకూర్చదన్నమాట. కాబట్టి బొప్పాయి తినేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. బొప్పాయిలో పీచుపదార్థం అధికంగా ఉండి, కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇందులో విటమిన్లు ఎ, సి, అలాగే యాంటీఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. అందువల్ల ఇది జీర్ణక్రియకు, రోగనిరోధక శక్తిని పెంచడానికి, చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కాబట్టి ప్రతిరోజూ బొప్పాయి తినడం మంచిది. అయితే ఈ కింది ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మాత్రం దీనిని తినకూడదు. పచ్చకామెర్లు, ఆస్తమా వంటి వ్యాధులతో బాధపడేవారు బొప్పాయిని తినేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. బొప్పాయిలో పాపైన్ వంటి ఎంజైమ్‌లు, బీటా-కెరోటిన్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. కొన్ని సందర్భాల్లో కామెర్లు, ఆస్తమాతో బాధపడేవారిలో ఇవి పరిస్థితిని మరింత తీవ్రతరం చేయగలవు. మూత్రపిండాల వ్యాధులు ఉన్నవారు, మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉన్నవారు బొప్పాయిని పరిమిత పరిమాణంలో మాత్రమే తినాలి. ఎందుకంటే బొప్పాయిలో విటమిన్ సి ఉంటుంది. దీనిని శరీరంలో అధికంగా తీసుకుంటే అది ఆక్సలేట్‌గా మారే అవకాశం ఉంది. ఈ అదనపు ఆక్సలేట్ మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటానికి దారితీస్తుంది. ఇప్పటికే ఉన్న రాళ్ల పరిమాణాన్ని పెంచే అవకాశం కూడా లేకపోలేదు. అధిక రక్తపోటు, గుండె సమస్యలు ఉన్నవారు బొప్పాయిని పరిమితంగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ వ్యాధులు ఉన్నవారు తీసుకునే కొన్ని మందులతో బొప్పాయిలోని ఎంజైమ్‌లు చర్య జరిపి దుష్ప్రభావాలను కలిగిస్తాయి. దీనివల్ల అలర్జీలు, దురద, శరీరంపై దద్దుర్లు వస్తాయి. అందుకే వైద్యుల సలహా మేరకు మాత్రమే బొప్పాయి తినాలి. అంతేకాకుండా ఏవైనా ఇతర దీర్ఘ కాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు కూడా తప్పకుండా వైద్యుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే బొప్పాయి తీసుకోవాలి.

# వేసవి తాపాన్ని జయించే లిక్విడ్



వేసవి కాలం రాకతో అందరిలోనూ దాహం పెరిగిపోతుంది, దీనివల్ల ప్రజలు ఐస్ క్రీమ్ పార్లర్లు లేదా జ్యూస్ షాపుల వైపు పరుగులు తీస్తుంటారు. ప్రకృతి ప్రసాదించిన కొబ్బరినీళ్లు శరీరానికి ఎంతో మేలు చేస్తాయనేది నిజమే అయినప్పటికీ, ప్రస్తుతం వాటి ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయి. ఒక్కో కొబ్బరిబొండం ధర 50 రూపాయల నుండి ప్రారంభమై కొన్ని ప్రాంతాల్లో 80 రూపాయల వరకు పలుకుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతిరోజూ కొబ్బరినీళ్లు కొనడం అందరికీ సాధ్యం కాకపోవచ్చు. అయితే శరీర వేడిని తగ్గించడానికి, దాహాన్ని తీర్చుకోవడానికి అతి తక్కువ ఖర్చుతో కూడిన ఒక అద్భుతమైన పానీయం మనందరికీ అందుబాటులో ఉంది. అదే చల్లని మజ్జిగ. మనం రోజూ ఇంట్లో పాలు వాడుతుంటాం, ఆ పాలతో తోడుపెట్టిన పెరుగు నుండి సులభంగా మజ్జిగను తయారు చేసుకోవచ్చు. పెరుగులో తగినంత నీరు కలిపి చిలికితే ఆరోగ్యకరమైన మజ్జిగ సిద్ధమవుతుంది. ఇందులో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక అద్భుతమైన ఎంపిక. మజ్జిగలో క్యాల్షియం, పొటాషియం, ప్రోటీన్, విటమిన్లు, మెగ్నీషియం మరియు రకరకాల ఎంజైములు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో అనవసరమైన కొవ్వు పేరుకుపోకుండా చూస్తూనే మనకు అవసరమైన శక్తిని అందిస్తాయి. ఇది తాగినప్పుడు కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది కాబట్టి అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవాలనే కోరికను తగ్గిస్తుంది. మజ్జిగ తయారీలో అల్లం, మిరియాలు, జీలకర్ర వంటి మసాలా దినుసులను ఉపయోగించడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. భారీ భోజనం చేసిన తర్వాత ఒక గ్లాసు మజ్జిగ తాగడం వల్ల ప్రేగులలో పేరుకుపోయిన కొవ్వు వ్యర్థాలను తొలగించి జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. అజీర్ణం, శరీరంలో అధిక వేడి వంటి సమస్యలకు ఇది ఒక ఉత్తమ సహజ ఔషధం. మజ్జిగలో ఉండే ప్రోబయోటిక్ సూక్ష్మజీవులు కడుపు సంబంధిత వ్యాధులకు

కారణమయ్యే క్రిముల పెరుగుదలను అడ్డుకుంటాయి. ముఖ్యంగా ఎండల వల్ల విపరీతంగా పట్టే చెమటను నియంత్రించి, శరీరానికి తక్షణ ఉపశమనాన్ని కలిగిస్తుంది. మజ్జిగలో 90 శాతం కంటే ఎక్కువ నీరు ఉంటుంది, దీనితో పాటు ఎలక్ట్రోలైట్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇందులో ఉండే పొటాషియం శరీరంలోని ద్రవాల సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది. వేసవిలో శరీర ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరించడానికి ఇది ఒక థెరప్యూటిక్ డ్రింక్ లా పనిచేస్తుంది. ముఖ్యంగా మెనోపాజ్ దశలో ఉన్న మహిళలకు శరీర వేడి సమస్య ఎక్కువగా ఉంటుంది, అటువంటి వారికి ఒక గ్లాసు మజ్జిగ తాగడం వల్ల మంచి ఉపశమనం లభిస్తుంది. ఉప్పు, జీలకర్ర, పుదీనా కలిపిన మజ్జిగ శరీరానికి అమృతంతో సమానం. కాబట్టి ఈ వేసవిలో ఖరీదైన పానీయాల కంటే తక్కువ ధరలో లభించే ఈ ఆరోగ్యకరమైన మజ్జిగను మీ దైనందిన జీవితంలో భాగం చేసుకోండి. చల్లని మజ్జిగను సేవించండి, ఆరోగ్యంగా ఉండండి.

# కొబ్బరి నీళ్లు ఎప్పుడు తాగితే మంచిది..?



కొబ్బరి నీళ్లు కేవలం రుచికరమైన పానీయం మాత్రమే కాదు.. అవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. రోజూ కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరం శక్తివంతంగా, తాజాగా ఉంటుంది. కొబ్బరి నీళ్లలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, మెగ్నీషియం, సోడియం, పొటాషియం, కాల్షియం వంటి ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. కొబ్బరి నీళ్లు సహజంగా లభించే ఒక శ్రేష్టమైన పానీయం. వీటిని సూపర్ ఫుడ్ అని కూడా పిలుస్తారు. కొబ్బరి నీళ్లు రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు.. కొబ్బరి నీళ్లతో పాటు లేత కొబ్బరిని కూడా తినడం వల్ల రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం లభిస్తాయంటున్నారు.. ఎలక్ట్రోలైట్లతో నిండిన ఈ పానీయం ఎన్నో రకాల అనారోగ్యాల నుంచి మనల్ని రక్షిస్తుందని.. అందుకే.. ప్రతి ఒక్కరూ కొబ్బరి నీటిని తాగవచ్చని సూచిస్తున్నారు. అయితే.. కొబ్బరి నీళ్లు తాగడానికి ఉత్తమ సమయం ఉదయం ఖాళీ కడుపుతో (ఉదయం పూట) తాగడం.. ఇలా నిత్యం తాగడం వల్ల.. ఇది శరీరంలోని మలినాలను తొలగించి, రోజంతా ఎనర్జీని ఇస్తుంది. అయితే, మధ్యాహ్నం, వ్యాయామం తర్వాత లేదా దాహం వేసినప్పుడు కూడా తీసుకోవచ్చు.. ఇది శరీరానికి ఎలక్ట్రోలైట్స్.. తక్షణ శక్తిని అందిస్తుందని పేర్కొంటున్నారు. రోగనిరోధక శక్తి పెరుగుదల: కొబ్బరి నీళ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచి, ఇన్ఫెక్షన్ల బారి నుండి శరీరాన్ని కాపాడుతుంది. క్యాన్సర్ ప్రమాదం తగ్గింపు: అధ్యయనాల ప్రకారం, కొబ్బరి నీళ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. చర్మ ఆరోగ్యం మెరుగుదల: యాంటీ ఆక్సిడెంట్లు సూర్య కిరణాల నుండి చర్మాన్ని రక్షించి, చర్మాన్ని హైడ్రేటెడ్‌గా, ఆరోగ్యంగా ఉంచుతాయి. జీర్ణక్రియ సహాయం: కొబ్బరి నీళ్లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. జీర్ణ సంబంధిత సమస్యలున్నప్పుడు ఆయుర్వేద వైద్య సలహా తీసుకోవడం మంచిది. బరువు తగ్గడంలో తోడ్పాటు: కొబ్బరి నీళ్లలో తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ ఉంటాయి. ఇది కడుపు నిండిన భావన కలిగించి, ఆహారం తక్కువగా తినడానికి దోహదపడుతుంది. ఉదయం తాగడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. రక్తంలో చక్కెర నియంత్రణ: ఇందులో ఉండే మెగ్నీషియం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యం: కొబ్బరి నీళ్లలోని మెగ్నీషియం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంతో పాటు గుండె ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. జుట్టు ఆరోగ్యం మెరుగుదల: కొబ్బరి నీళ్లు జుట్టును హైడ్రేటెడ్‌గా ఉంచి, దాని ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. కండరాల ఆరోగ్యం: ఎలక్ట్రోలైట్లు కండరాల రికవరీకి సహాయపడతాయి. వ్యాయామం తర్వాత అలసిన కండరాలకు శక్తినిచ్చి, తాజాగా ఉంచుతాయి. రక్తపోటు నియంత్రణ: కొబ్బరి నీళ్లలో ఉండే మెగ్నీషియం అధిక రక్తపోటును తగ్గించి, దానిని నియంత్రణలో ఉంచుతుంది. శరీర హైడ్రేషన్: శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో కొబ్బరి నీళ్లు అద్భుతంగా పనిచేస్తాయి. వేసవిలో శరీరానికి హాని చేసే కూల్ డ్రింక్స్‌కు బదులుగా కొబ్బరి నీళ్లను ఎంచుకోవడం ఉత్తమం. ఎలక్ట్రోలైట్ సమతుల్యత: కొబ్బరి నీళ్లలో సోడియం, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం వంటి ఎలక్ట్రోలైట్లు ఉంటాయి. ఇవి శరీరంలో ఎలక్ట్రోలైట్ అసమతుల్యతను సరిదిద్ది, కండరాలకు, శరీర ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వృద్ధులలో ఈ సమస్య తరచుగా కనిపిస్తుంది.. అలాంటి వారికి కొబ్బరి నీళ్లు అమృతంలా పనిచేస్తాయి.

## బీసీసీఐ తప్పుడు నిర్ణయాలు.. ఏడాదికి రూ. 2400 కోట్ల నష్టం.. క్రికెట్ బోర్డుపై మోడీ ఫైర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) నిర్వహణపై మరోసారి పెద్ద ఎత్తున చర్చ చెలరేగింది. బీసీసీఐ విధానాలపై ఐపీఎల్ వ్యవస్థాపకుడు లలిత్ మోడీ తీవ్రంగా మండిపడ్డారు. బీసీసీఐ తీసుకున్న నిర్ణయాలతో ఏడాదికి రూ.2400 కోట్ల వరకు ఈ లీగ్ కి నష్టం వాటిల్లుతోందని ఆయన చేసిన ఆరోపణలు సంచలనంగా మారాయి. ప్రస్తుతం లీగ్‌లో 10 టీమ్స్ ఉన్నప్పటికీ కేవలం 74 మ్యాచ్‌లతోనే టోర్నమెంట్ నిర్వహిస్తున్నారని తెలిపారు. అసలు ఈ ఫార్మాట్ ప్రకారం ప్రతి జట్టు ఒకే ప్రత్యర్థితో రెండేసి మ్యాచ్‌లు ఆడితే లీగ్ దశలోనే 90 మ్యాచ్‌లు, ప్లే ఆఫ్స్ కలిపి మొత్తం 94 మ్యాచ్‌లు జరగాల్సి ఉందని లలిత్ మోడీ పేర్కొన్నారు.

కొద్ది కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ పొందిన టీ20 లీగ్ గా ఐపీఎల్ చరిత్ర నెలకొల్పింది. ఇటీవలే ఈ టోర్నీ ప్రసార హక్కులు ఏకంగా రూ.48,390 కోట్లకు అమ్ముడుపోవడంతో పాటు ఈ సీజన్‌కు ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీలు భారీ మొత్తానికి అమ్ముడైయ్యాయి. ఈ విషయంపై కూడా ఐపీఎల్ మాజీ చైర్మన్ లలిత్ మాట్లాడుతూ.. ఒక్కో మ్యాచ్‌కు మీడియా హక్కులతో భారీ ఆదాయం ఆర్జిస్తుంది.. హోంగ్రౌండ్ తో పాటు బయటి స్టేడియాల్లో కూడా మ్యాచ్‌లు జరిగే విధానం అమలు చేస్తే అదనంగా వేల కోట్లు బీసీసీఐ అకౌంట్లో చేరేవి.. ఆ ఆదాయంలో సగం ఐపీఎల్ ఫ్రాంచైజీలకు వెళ్తుంది. దాంతో టీమ్స్ వ్యాల్యూ కూడా మరింత పెరుగుతుందని లలిత్ మోడీ వెల్లడించారు.

ఇటీవల ఆర్సీబీ, రాజస్థాన్ జట్లు భారీ ధరకు అమ్ముడుపోవడం నాకు సంతోషంగా ఉంది.. కానీ టీమ్స్ కి హామీ ఇచ్చిన ఫార్మాట్‌ను అమలు చేయకపోవడం వాణిజ్య ఒప్పందానికి విరుద్ధమని లలిత్ మోడీ తెలిపారు. ఐపీఎల్ ప్రారంభమైన తొలినాళ్లలో 8 జట్లు మాత్రమే ఉండగా..

ప్రతి టీమ్ హోంగ్రౌండ్ తో పాటు ఇరత స్టేడియాల్లో ఒకే ప్రత్యర్థితో రెండు మ్యాచ్‌లు తప్పనిసరిగా ఆడుతుండేవి.. కానీ ఇప్పుడు లీగ్‌లో 10 జట్లు ఉన్నాయి. తప్పకుండా 94 మ్యాచులు జరగాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం 74 మ్యాచులు మాత్రమే జరుగుతున్నాయి.. తగ్గిన 20 మ్యాచుల వలన ఒక్కో మ్యాచ్ కి వచ్చే రూ. 118 కోట్ల మీడియా రైట్స్ ఆదాయం పోతుంది.. ఫ్రాంచైజీలు కూడా రూ. 120 కోట్ల చొప్పు నష్టపోతున్నారని ఐపీఎల్ వ్యవస్థాపకుడు లలిత్ మోడీ చెప్పుకొచ్చారు.

## ఒక్క ఛాన్స్ అంటున్న సచిన్ టెండుల్కర్ కొడుకు.. వాటర్ బాయ్ డ్యూటీ ఇచ్చిన లక్నో..

**హైదరాబాద్ పెన్ పవర్:** గత ఐదేళ్ల పాటు ముంబై ఇండియన్స్‌లో కొనసాగిన అర్జున్ టెండుల్కర్ గత ఏడాది జరిగిన వేలంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు ట్రేడ్ అయ్యారు. రిషబ్ పంత్ నాయకత్వంలోని లక్నో జట్టు ఇప్పటి వరకు రెండు మ్యాచ్‌లు ఆడినప్పటికీ, సచిన్ కొడుకుకు ఇంకా తుది జట్టులో అవకాశం మాత్రం దక్కలేదు. ఏప్రిల్ 5వ తేదీన సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) తో జరిగిన మ్యాచ్‌లో అర్జున్ 'వాటర్ బాయ్'గా సేవలు అందిస్తుండగా తీసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బౌండరీ లైన్ దగ్గర అభిమానులు తన పేరును పిలుస్తుంటే, అతడు హుందాగా తన బాధ్యతను నిర్వహించడం అందరినీ ఆకట్టుకుంది.

**అర్జున్ టెండూల్కర్ ఐపీఎల్ రికార్డులు:**
అర్జున్ టెండూల్కర్ ఇప్పటి వరకు ఐపీఎల్‌లో 5 మ్యాచ్‌లు ఆడాడు. ఈ మ్యాచ్‌లలో మొత్తం 3 వికెట్లు తీసుకున్నాడు. ఇవన్నీ ముంబై ఇండియన్స్ తరఫున ఆడినప్పుడే వచ్చాయి. 2023 సీజన్‌లో ఆయన ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌లో అర్జున్ గోవా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.


**వ్యక్తిగత జీవితం:**
గత నెలలో అర్జున్ టెండూల్కర్ సానియా చందోక్ను వివాహం చేసుకున్నారు. గ్రావిస్ గ్రూప్ ఛైర్మన్ రవి ఘై మనవరాలైన సానియా, టెండూల్కర్ కుటుంబానికి, ముఖ్యంగా అర్జున్ సోదరి సారాకు క్లోజ్ ఫ్రెండ్. ఈ వివాహ వేడుకకు భారత క్రికెట్ దిగ్గజాలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కాగా, మైదానంలో అవకాశం కోసం ఎదురు చూస్తున్న అర్జున్, తన వ్యక్తిగత జీవితంలో మాత్రం సంతోషంగా ముందడుగు వేశారు. త్వరలోనే ఆయన లక్నో జెర్సీలో డెబ్యూ చేయాలని క్రికెట్ అభిమానులు కోరుకుంటున్నారు.




# గౌహతిలో భారీ వర్షం... రాజస్థాన్ రాయల్స్, ముంబై మ్యాచ్ ఆలస్యం

గౌహతి వేదికగా రాజస్థాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్ మధ్య జరగాల్సిన ఐపీఎల్ మ్యాచ్‌కు వర్షం అడ్డంకిగా మారింది. మంగళవారం మధ్యాహ్నం నుంచి నగరంలో సుమారు మూడు గంటల పాటు భారీ వర్షం కురవడంతో, బర్సపరాలోని అస్సాం క్రికెట్ అసోసియేషన్ స్టేడియాన్ని సిబ్బంది కవర్లతో పూర్తిగా కప్పి ఉంచారు.

షెడ్యూల్ ప్రకారం రాత్రి 7:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉండగా, వర్షం కారణంగా టాస్ కూడా వేయలేదు. వర్షం తగ్గుముఖం పట్టడంతో గ్రౌండ్ సిబ్బంది మైదానాన్ని సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. సూపర్ సాపర్ల సహాయంతో ఔట్‌ఫీల్డ్‌లోని నీటిని తొలగిస్తున్నారు. త్వరలోనే అంపైర్లు మైదానాన్ని పరిశీలించి టాస్‌పై నిర్ణయం తీసుకోనున్నారు. రాత్రి 8:30 గంటల లోపు ఆట మొదలైతే ఓవర్ల కోత ఉండదని నిర్వాహకులు తెలిపారు. ఈ సీజన్‌లో గౌహతిలో రాజస్థాన్‌కు ఇది రెండో 'హోమ్' మ్యాచ్. ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ గెలిచి మంచి ఊపు మీదుంది. మరోవైపు, ముంబై ఇండియన్స్ ఒక మ్యాచ్ గెలిచి, మరొకటి ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో గెలిచి తిరిగి విజయాల బాట పట్టాలని చూస్తోంది. ఈ మ్యాచ్‌లో భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా, రాజస్థాన్ యువ సంచలనం 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ మధ్య పోరుపై అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఐపీఎల్ లో ఇప్పటికే ఒక సెంచరీ, 30 సిక్సర్లు బాదిన ఈ బీహార్ కుర్రాడు.. బుమ్రా బౌలింగ్‌ను ఎలా ఎదుర్కొంటాడో చూడాలని అందరూ భావిస్తున్నారు. అయితే, ప్రస్తుతానికి వర్షం ఈ ఆసక్తికరమైన పోరుకు అడ్డుగా నిలిచింది.




## హిట్‌మెషీన్‌ని బాగా కష్టపెట్టిన సినిమాలివా?







కొంత మంది కెరీర్‌లో ఎన్ని చేసినా కష్టతరమైనవి కొన్ని ఉంటుంటాయి. అలాంటి కష్టమైన, తనని కష్టపెట్టిన సినిమాలు ఉన్నాయట హిట్ మెషీన్ అనిల్ రావిపూడి కెరీర్‌లో. స్టార్ డైరెక్టర్ రాజమౌళి తరువాత అపజయమెరుగని డైరెక్టర్ ఎవరైనా ఉన్నారంటే అది హిట్ మెషీన్ అనిల్ రావిపూడి మాత్రమే. -పటాస్- నుంచి దర్శకుడిగా కెరీర్ ప్రారంభించిన అనిల్ రావిపూడి ఇప్పటి వరకు తొమ్మిది సినిమాలని రూపొందించారు. ఇందులో ప్రతి సినిమా సూపర్ హిట్, బ్లాక్ బస్టర్ అనిపించుకున్నావే. ఎఫ్ 2తో సంక్రాంతి బ్లాక్ బస్టర్లకు తెరలేపిన అనిల్ రావిపూడి సరిలేరు నీకెవ్వరు, సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ గారు- వంటి సినిమాలతో సంక్రాంతి బ్లాక్ బస్టర్లని అందించి అపజయమెరుగని దర్శకుడిగా సరికొత్త ట్రాక్ రికార్డ్‌ని సొంతం చేసుకున్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్‌కు కామెడీని జోడించి ప్రేక్షకుల్ని ఆకట్టుకోవడంలో దిట్ట అని పేరు తెచ్చుకున్న అనిల్ రావిపూడి వరుసగా ఇప్పటి వరకు 9 సినిమాలతో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిపించుకున్నారు. అయితే ఈ తొమ్మిది సినిమాల్లో అనిల్ రావిపూడిని అత్యంత కష్టంగా అనిపించిన సినిమాలు రెండు అని అట. ఈ విషయాన్ని ఓ పోడ్ కాస్ట్‌లో మాట్లాడుతూ స్వయంగా ఆయనే అంగీకరించారు. ప్రతి సినిమాకు స్ట్రగుల్ అనేది ఉంటుంది. అయితే నాకు కాంప్లీకేటెడ్‌గా అనిపించిన సినిమా -భగవంత్ కేసరి- స్క్రిప్ట్. ఇందులో ఫన్ తక్కువ.. చాలా డ్రామా ఉంటుంది. సోషల్ కంటెంట్ ఉంది. విలన్ కాన్‌ఫ్లిక్స్ అందులో మళ్లీ ఫ్లాష్ బ్యాక్. కొద్దిగా వెయిట్ ఉన్న కథ. భగవంత్ కేసరి కథలో లోడ్ ఎక్కువ ఉంటుంది. -సరిలేరు నీకెవ్వరు- కథ కూడా అంతే. ఈ రెండు కథలు బాగా లోడ్ ఎక్కువ ఉన్న కథలు. ఈ రెండు నాకు కొంచెం టఫ్ అనిపించాయి. అయితే మిగతావన్నీ లైటర్ వేన్ స్క్రిప్ట్స్ బట్ ట్రీట్మెంట్ కష్టంగా ఉంటాయి. అయితే భగవంత్ కేసరి, సరిలేరు నీకెవ్వరు సినిమాలు కథ కష్టంగా ఉంటది ట్రీట్మెంట్ చాలా కష్టం. కానీ మిగతావి అలా కాదు. మిగత కథలు కామెడీ ప్రధానంగా సాగివి అయితే దేని కష్టం దానిదే కానీ భగవంత్ కేసరి, సరిలేరు నీకెవ్వరు చిత్రాలు మాత్రం లోడ్ ఎక్కువున్నవి కావడంతో కొంత కష్టంగా అనిపించాయి- అన్నారు.

ఈ రెండు సినిమాల్లో -భగవంత్ కేసరి- సినిమా సామాజిక అంశం నేపథ్యంలో రూపొందిన మూవీ కాగా, -సరిలేరు నీకెవ్వరు- దేశ భక్తి ప్రధానంగా రూపొందిన సినిమా. ఇందులో -భగవంత్ కేసరి- ఆధారంగా కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ -జన నాయగన్-గా రీమేక్ చేయడం తెలిసిందే. జనవరిలో రిలీజ్ కావాల్సిన ఈ మూవీ రాజకీయ వివాదం కారణంగా రిలీజ్ ఆలస్యం అవుతూ వస్తోంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965